ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

27.7.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 52 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

## రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.



9119949944
7897222788 - 7897222789



# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ

## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరో సారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు.

మిగతా 4 లో

# స్విగ్గీ పాలిటిక్స్

## తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి కీలకభూమిక



### సిద్ధాంత రాజకీయాలకు కట్టుబడ్డ నేత జైపాల్
### జైపాల్ రెడ్డి డెమక్రసీ అవార్డు ప్రదానంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూలై 26:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్యత్రేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ–, ఇక్ఫై నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమెక్రసీ తొలి అవార్డు అందజేశారు.


మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్లపై చర్చకు సిద్ధమే

- కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం
- మంత్రివర్గంలో బీసీలకు పెద్దపీట వేయాలి
- బీజేపీ ఎంపీ రఘునందన్



03



## సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

- భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
- దళాలతో కలిపి ప్రత్యేకంగా రుద్ర విభాగం
- సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి


04



## నేతలకన్నా పార్టీయే సుప్రీం

కాంగ్రెస్ బీసీ పాలిటిక్స్ పేరుతో మోసం
బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు

03



# 30న నిసార్ రాకెట్ ప్రయోగం

అమెరికాతో సంయుక్తంగా తయారీ క్రయోజెనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం

02

# రేవంత్ కట్టుబానిసలుగా పోలీసులు


## వారు గడ్డి తింటున్నారా.. అన్నం తింటున్నారా

- మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం
- బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

03

తెలంగాణ పోలీసులపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు.





# సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

- ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం
- డీఎన్ఏ టెస్టుతో బట్టబయలైన మోసం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

02



# పొంగుతున్న వాగులు, వంకలు

- హుస్సేన్ సాగర్‌లో నాలుగు తూములు ఎత్తివేత
- పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం
- కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం

02

హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతుంది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

నలుగురు మావోయిస్టులు మృతి

02



# స్విగ్గీ పాలిటిక్స్ నడుస్తున్నాయ్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు- అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంత పరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు. జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇవాళ రాజకీయాలు ప్రమాదకరమైన దిశలో వెళ్తున్నాయి. ప్రజాస్వామిక విలువలు తగ్గి.. పొలిటికల్ మెనేజ్‌మెంట్ పెరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన చెందారు.. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం



ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### నలుగురు మావోయిస్టులు మృతి

**రాయ్‌పూర్, జూలై 26:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మరోమారు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనాస్థలి నుంచి భారీగా ఆయుధాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని నైరుతి ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికి సంబంధించి సమాచారం అందగా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుకాల్పులు చోటు-చేసుకున్నాయి. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు- సమాచారం. ఈనెల 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలకు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాలకు ముందే ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం.

## సీఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



**హైదరాబాద్, జులై 26:** సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను బీఆర్ఎస్ నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. రాజేంద్ర నగర్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి.. కౌశిక్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కౌశిక్‌రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని రాజేంద్రనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు- రాజేంద్రనగర్ పోలీసులు తెలిపారు. సిఎంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో కౌశిక్‌రెడ్డి నివాసానికి ఆయన మద్దతుదారులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు. కొండాపూర్‌లోని కొల్లా లగ్జరీస్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నివాసం ఉండగా, ఆయన ఇంటిపై ఏ క్షణమైన దాడి జరిగే అవకాశం ఉందనే సమాచారంతో పోలీసులు భారీగా మోహరించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి చేస్తే అడ్డుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని బిఆర్ఎస్ కార్యకర్తలు తెలిపారు.

## బీహార్ ప్రభుత్వం కీలక నిర్ణయం

### జర్నలిస్టుల పెన్షన్ 15 వేలకు పెంపు

**పాట్నా, జూలై 26:** అర్హులైన పాత్రికేయులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.6,000 నెలసరి పెన్షన్‌ను రూ.15,000కు పెంచుతున్నట్టు సిఎం నితీశ్ కుమార్ ప్రకటించారు. ఈ స్కీమ్ కింద పెన్షన్ అందుకుంటున్న పాత్రికేయుడు ఎవరైనా మరణిస్తే ఆయన భార్యకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3,000 నెలవారీ పెన్షన్‌ను రూ.10,000కు పెంచినట్టు- తెలిపారు. ఈ మేరకు సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రజాస్వామానికి నాలుగో మూలస్తంభం పాత్రికేయులను, సామాజిక అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని నితీష్ ఈ సందర్భంగా అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరుగనున్న నేపథ్యంలో నితీష్ తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఇస్తున్న నెలవారీ పెన్షన్లను రూ.400 నుంచి రూ.1,100కు పెంచినట్టు కూడా నితీష్ శనివారంనాడు ప్రకటించారు. 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని చెప్పారు. అయితే జూలై బిల్లు నుంచే వినియోగదారులు లబ్ధి పొందుతారని వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో కోటి ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఎం ఇటీ-వల ప్రకటించారు

## టూవీలర్‌ను ఢీకొన్న ట్యాంకర్

### తండ్రీ కూతుళ్ల దుర్మరణం


**రంగరెడ్డి, జూలై 24:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చౌరస్తాలో శనివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. ట్యాంకర్ లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న తండ్రి, కుమార్తె మృతి చెందారు. సీఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన మచ్చేందర్.. శంషాబాద్ వర్ధమాన్ కళాశాలలో బీటెక్ చదువుతున్న తన కుమార్తె మైత్రిని కాలేజీకి పంపించేందుకు బైక్‌పై బస్టాప్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ చౌరస్తా వద్దకు రాగానే వీరి ద్విచక్రవాహనాన్ని ట్యాంకర్ లారీ ఢీకొట్టింది. మచ్చేందర్ ఘటనాస్థలిలోనే మృతి చెందగా, మైత్రికి తీవ్రగాయాలై లారీ టైర్ల మధ్యలో ఇరుక్కుపోయింది. కాపాడండి అంటూ మైత్రి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. ప్రమాదం జరిగిన వెంటనే అతి కష్టమ్మీద తన మొబైల్‌ను సమీపంలో ఉన్న ఓ వ్యక్తికి ఇచ్చి కుటుంబ సభ్యులకు ఫోన్ చేయాలని ప్రాథేయపడటం అక్కడి వారిని కన్నీరు పెట్టించింది. అదే సమయంలో స్నేహితురాలి నుంచి మైత్రికి ఫోన్లు రావడంతో.. స్థానికులు ప్రమాదం విషయం చెప్పి ఆమె బంధువులకు సమాచారం అందేలా చేశారు. కాసేపటికి మైత్రి కూడా కన్నుమూసిందని సీఐ తెలిపారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





## 30న నిసార్ రాకెట్ ప్రయోగం

### అమెరికాతో సంయుక్తంగా తయారీ

### క్రయోజనిక్ ఇంజన్ సాంకేతికతలో భారత్ విజయం



**బెంగలూరు, జూలై 26:** భారత్, అమెరికా కలిసి సంయుక్తంగా తయారు చేసిన 'ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ అయిన సింథటిక్ ఎపర్చర్ రాడార్ శాటిలైట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. ఇది ఒక సాంకేతిక అద్భుతం, గేమ్ ఛేంజర్‌గా మారుతుందని చెబుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు నుంచి ప్రాణాలను కాపాడేందుకు ఈ శాటిలైట్ ఉపయోగపడుతుంది. 1.3 బిలియన్ డాలర్ల పైగా ఖర్చుతో భారత్, అమెరికాలు కలిసి ఈ శాటిలైట్‌ని రూపొందించాయి. భారత్ లోని శ్రీహరికోట లాంచింగ్ సెంటర్ నుంచి ఈ ఉపగ్రహ ప్రయోగం జరుగుతుంది. భారతీయ రాకెట్ ద్వారా నిసార్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. ఒకప్పుడు, 90లలో అమెరికన్లు ఈ రాకెట్ అభివృద్ధిని దెబ్బతీయాలని చూశారు, ఇప్పుడు అదే రాకెట్ ద్వారా నిసార్ అంతరిక్షంలోకి ప్రవేశపెట్టబడుతుంది. జూలై 30న ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి లాంచ్ చేయబడుతుంది. ఇస్రో చెబుతున్న దాని ప్రకారం.. నిసార్ ఉపగ్రహం 2392 కిలోల బరువు ఉంటుంది. 12 రోజుల వ్యవధిలో ఇది మొత్తం భూమిని అన్ని వాతావరణాలు, పగలు, రాత్రుల్ని స్కాన్ చేసి డేటా ఇస్తుంది. నిసార్ భూమి ఉపరితలంపై మార్పులను, మంచు పలకల కదలికలు, వృక్ష సంపద మార్పులు చేర్పులను గుర్తించగలదు. దీనిని జియోసింక్రోనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ మార్క్ 2 రాకెట్ ఉపయోగించి ప్రయోగిస్తారు. ఇది దేశీయంగా అభివృద్ధి చేసిన క్రయోజనిక్ ఇంజన్‌తో పనిచేసే రాకెట్. 90లలో ఈ సాంకేతికత భారత్‌కు రష్యా నుంచి అందకుండా అమెరికా అడ్డుకుంది. ఎక్కువ బరువు ఉండే, ఎర్త్ సింక్రోనస్ ఆర్బిట్‌లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి భారీ రాకెట్లు అవసరం అవుతాయి. ఇది క్రయోజనిక్ టెక్నాలజీ ఉపయోగించుకుంటుంది. భారత్ సొంతగా తన క్రయోజనిక్ టెక్నాలజీని అభివృద్ధి చేసుకునేందుకు 20 ఏళ్లు కష్టపడింది. అమెరికా తిరస్కణలు భారత్‌ని మరింత సమర్థంగా పనిచేసేలా చేసింది. ఈ టెక్నాలజీ పొందకుండా భారత్‌పై ఆంక్షలు, ఒత్తిడిని కూడా ప్రయోగించింది. భారత శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడి ఈ టెక్నాలజీని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం, ఈ నిసార్ శాటిలైట్‌ని జీఎస్ఎల్వీ మార్క్ -2 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. దీనికి స్వదేశీ క్రయోజనిక్ ఇంజన్లను వాడుతున్నారు. చివరకు అమెరికా అహంకారాన్ని భారత్ సవాల్ చేసి ఈ టెక్నాలజీని సాధించింది. నిసార్ నాసా, ఇస్రోల 50:50 శాతం భాగస్వామ్యంతో తయారవుతోంది. నిసార్ ప్రాజెక్ట్ కోసం భారత్ ఏకంగా రూ. 800 కోట్లు ఖర్చు చేసింది.ఈ శాటిలైట్ భూమి, మంచు ఉపరితలాలను ప్రతీ 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. భారత్ ఎస్-బ్యాండ్ రాడార్‌ను అందించడమే కాకుండా, రాకెట్ లాంచింగ్, ప్రయోగ సేవలను కూడా అందిస్తోంది. నిసార్ నిర్మాణానికి దాదాపుగా 11 ఏళ్లు పట్టింది.



## సృష్టి టెస్ట్‌ట్యూబ్ బేబీ సెంటర్ దగా

### ఇతరుల వీర్యకణాలతో స్త్రీకి గర్భం

### డీఎన్ఏ టెస్టుతో బట్టబయలైన మోసం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు


**హైదరాబాద్, జూలై 26 :** సికింద్రాబాద్‌లోని టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బాగోతం బయటపడింది. భరత్ వీర్యంతో కాకుండా ఇతరుల వీర్యంతో ఓ స్త్రీకి గర్భం వచ్చేలా చేశారు. ఈ సెంటర్‌పై పోలీసులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పిల్లల కోసం టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఓ మహిళ ఆశ్రయించారు. తన భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని ఆమె కోరారు. వేరే వారి వీర్యకణాలతో సంతానం కలిగించారు వైద్యురాలు. అనుమానం వచ్చి డీఎన్ఏ టెస్ట్ చేయించారు దంపతులు. కడుపులో ఉన్న శిశువు డీఎన్ఏ వేరే వారిదిగా తేలడంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదు మేరకు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వచ్చిన దంపతులకు మగ బిడ్డ జన్మించింది. బిడ్డ ఎదుగుతున్న కొద్దీ అనారోగ్య సమస్యలు వచ్చాయి. కొన్ని రోజుల క్రితమే పుట్టిన బాబుకి కేన్సర్ అని తేలడంతో దంపతులు షాక్‌కి గురయ్యారు. ఈ విషయం తెలియడంతో వెంటనే మరో డాక్టర్‌ను కలిశారు దంపతులు. డీఎన్ఏ టెస్ట్ చేయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే తొమ్మిదేళ్ల క్రితం సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను సీజ్ చేశారు. అక్రమంగా అనుమతులు పొంది.. మళ్లీ నిర్వహిస్తున్నారు డాక్టర్ నమ్రత. రెండు గంటలుగా రెవెన్యూ, పోలీస్, వైద్య శాఖల ఉన్నతాధికారులు సృష్టి సెంటర్‌లో తనిఖీలు చేపట్టారు. అక్రమంగా పెద్దఎత్తున వీర్యం నిల్వలు ఉన్నట్లు గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపించి వీర్యం సేకరిస్తున్నారని అధికారులు గుర్తించారు. ఎవరైనా దంపతులు టెస్ట్ ట్యూబ్ బేబీ కోసం వస్తేనే.. విజయవాడ నుంచి డాక్టర్ నమ్రత వస్తున్నారు. నమ్రతను విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీసుకువచ్చి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఎంత మందికి ఇలా ట్రీ-ట్ మెంట్ ఇచ్చారు అనేదానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వర్షాలతో పొంగుతున్న వాగులు, వంకలు

### హుస్సేన్ సాగర్‌లో 4 తూములు ఎత్తివేత

### పూర్తిస్థాయికి లక్నవరం సరస్సు నీటిమట్టం

### కడెంలో పూర్తిస్థాయికి చేరిన నీటిమట్టం



హైదరాబాద్, జూలై 26: హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వాన కురుస్తోంది. ఈ వర్షంతోపాటు- నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే వరదనీటితో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. దీంతో అధికారులు నాలుగు తూము గేట్లు- ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువుల్లో జలకళ సంతరించుకుంది. వాగుల్లో క్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతుంది. ఈ నేపథ్యంలో లక్నవరం సరస్సు జలమయంగా మారింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ సరస్సులో వరద నీరు 28 అడుగులకు చేరుకుంది. దీంతో పాటు- మేడారంలోని జంపన్న వాగు వద్ద వరద బ్రిడ్జిని తాకేలా ప్రవహిస్తుంది. దర్శనానికి వచ్చిన భక్తులు జల్లుస్నానాలు చేస్తూ.. ప్రవాహాన్ని ఆసక్తిగా తిలకిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు వైపు వెళ్లకుండా అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయం జలకళను సంతరించుకుంది. ఈ వరద నీరు చేరడంతో కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా.. ప్రస్తుతం 695.150 అడుగులకు చేరుకుంది. అధికారులు జలాశయం గేట్లు- ఎత్తడంతో పాలనురుగులా వరద నీరు దిగువకు ప్రవహించింది. భారీగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి జిల్లాలోని వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి మండలం పోతంగల్ కుర్దు- నాగ్లూర్ శివారులోని పొలాలకు సుమారు 30 మంది రైతులు వరినాట్లు- వేయడానికి వెళ్లారు. పనులు ముగించుకుని సాయంత్రం తమ ఇళ్లకు వెళ్లేందుకు వారంతా ఆ ప్రాంతంలోని కాటేవాడి వాగును దాటు-తుండగా.. వరద ఉద్ధృతి పెరగడంతో వారంతా చిక్కుకున్నారు. సుమారు మూడు గంటలపాటు- వరదలో నిరీక్షించారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత గుంపుగా వాగు దాటారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
ఆదివారం 27 జూలై 2025 హైదరాబాద్


# బనకచర్ల పేరుతో చంద్రబాబు కుట్రలు

- కృష్ణా నీటిని రాయలసీమకు తరలించే ఎత్తులు
- నికరజలాలే లేనప్పడే మిగులు జలాలు ఎక్కడివి
- చంద్రబాబుకు రేవంత్ రెడ్డి పరోక్ష సహకారం
- కృష్ణా,గోదావరి జలాలపై మరోమారు ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశంలో హరీష్ రావు



**హైదరాబాద్, జూలై 24:** సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారని, అందుకే ఆయన పేరును పదే పదే ప్రస్తావిస్తున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ మల్లాపూర్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు వల్ల కలిగే నష్టంపై ప్రజంటేషన్ ఇచ్చారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు. రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అసవరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం అని హరీశ్‌రావు తెలిపారు. గోదావరిలో తెలంగాణకు 967 టీ–ఎంసీలు, ఏపీకి 513 టీ–ఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీ–ఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరద జలాలు అంటున్నాడని.. లెక్క తేలకుండా వాటిని ఎలా తీసుకెళ్తావని చంద్రబాబుపై హరీశ్‌రావు మండిపడ్డారు. నీళ్లు నిండుగా ఉంటే గోదావరిపై తెలంగాణ ప్రాజెక్టులను ఎందుకు వ్యతిరేకించావని చంద్రబాబును హరీశ్‌రావు నిలదీశారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీలోనే కేటాయించిన నీళ్లనే అడ్డుకుంటు న్నాడని మండిపడ్డారు. కచ్చితంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2018లో కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులు నిలిపివేయాలని చంద్రబాబు లేఖ రాశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రాజెక్టులను చంద్రబాబు అడ్డుకున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ ఖమ్మంలో భక్తరామదాసు ప్రాజెక్టు 10 నెలల్లో పూర్తి చేశామని చెప్పారు. కల్వకుర్తి ప్రాజెక్టుకు 25 టీ–ఎంసీలు సరిపోతలేదని 40 టీ–ఎంసీలకు పెంచుకున్నామని తెలిపారు. దాన్ని కూడా 2015లో చంద్రబాబు ప్రభుత్వం లేఖ రాసిందని పేర్కొన్నారు. పాలమూరు–రంగారెడ్డి డిండి ప్రాజెక్టులను కూడా ఆపాలని బాబు లేఖ రాసిందని అన్నారు. ఇప్పుడేమో ఏపీ, తెలంగాణ రెండు కండ్లు అంటున్నాడని మండిపడ్డారు. నేను ఎప్పుడూ తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోలేదని చంద్రబాబు చెబుతున్నాడని గుర్తుచేశారు. చంద్రబాబు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ఊరుకోలేదని తెలిపారు. కేసీఆర్ మంచినీటి కోసం అంటూ రూ.30వేల కోట్లతో పాలమూరు ప్రాజెక్టును 80 శాతం పూర్తి చేశారని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక పథకం ప్రకారం కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. అందుకే బనకచర్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది

**లీడర్‌గా ఎదగాలనుకున్న వారికి జాగృతి అండ**

**లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్, జూలై 26:** కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన 'లీడర్' శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నట్లు చెప్పారు.తెలంగాణ జాగృతి నుంచి గాంధీగిరీకి కొత్త భాష్యం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన సంప్రదాయాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించుకోవడమే లీడర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కొంపల్లి శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న లీడర్ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. జాగృతి కార్యకర్తలకు మానవీయ, సామాజిక బాధ్యతలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అలాగే నాయకత్వ లక్షణాలు ఎలా ఉండాలో ఆమె వివరంగా తెలిపారు. ఎప్పుడూ కొత్తగా ఉంటేనే సంస్థలు బతుకుతాయి. తల్లి గర్భంలో నుంచి ఎవరూ నాయకత్వ లక్షణాలతో పుట్టరు. నేర్చుకుంటూ, మార్చుకుంటూ ముందు కెళ్లేవాడే నాయకుడవుతాడు తప్ప.. మూస పద్ధతిలో కొనసాగేవాడు నాయకుడు కాలేడని అన్నారు. సామాజిక స్పృహ కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ 11 స్థానంలో ఉందని ఓ సర్వేలో తేలింది. తోటివారి గోప్యతకు, మర్యాదకు భంగం వాటిల్లకుండా పదునైన విమర్శలు చేయడం నేర్చుకోండి. పక్కవాడిని తిడుతున్నారంటే కంటెంట్ లేనట్లు అర్థం. మహాత్మాగాంధీ ఎప్పుడూ ఎమ్మెల్యే గానో, ఎంపీగానో లేరు. కానీ, ఇప్పటికీ ఆయన్ని గుర్తు చేసుకుంటాం. సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతీ మనుగడ సాధించలేదు. సాంస్కృతిక నేపథ్యం లేని జాతి.. పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిది. తెలంగాణ జాతికి అద్భుతమైన నేపథ్యం ఉంది. దానిని పరిరక్షించేందుకే 'జాగృతి' పని చేస్తుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో యాసను అవహేళన చేసిన ఓ వ్యక్తికి నంది అవార్డు ఇవ్వడాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా, ఎంత పెద్ద సమస్య అయినా ఎదురొడ్డి నిలిచిన సంస్థ ఇది. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం పని చేశాం. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పని చేశాం. రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరుకోబోదని కవిత అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఎంత పెద్ద వ్యవస్థతోనైనా, ఎంతటి పెట్టుబడి వ్యవస్థతోనైనా జాగృతి నిలబడి పోరాడిందని కవిత పేర్కొన్నారు. జాగృతి లాంటి సంస్థలు తరచూ పుట్టవు, పుట్టినవి చరిత్రలో నిలవడం చాలా అరుదని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక సంస్థ మాత్రమే కాక, ఒక ఉద్యమంగా ప్రజలలో పెంపొందించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. అలాగే, నాయకత్వం అంటే హోదా కాదు.. ప్రజా స్పృహ అని పేర్కొన్నారు. ఇంట్లో ఉండే ఇల్లాలు మొదటి లీడర్.. అని మహిళలను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఇంట్లో ప్రతి ఒక్కరి అవసరాలను ముందుగా గుర్తించి, తగినంత జాగ్రత్త తీసుకునే మహిళలే నిజమైన నాయకులు అని చెప్పుకొచ్చారు. అదే విధంగా, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని.. పరిష్కార మార్గాలు అన్వేషించే వాడే నిజమైన నాయకుడని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక స్పృహే మంచి నాయకుడి ప్రథమ లక్షణమని కవిత అన్నారు. మన ఇంట్లో ఉన్న చెత్తను పక్కింట్లో వేయకుండా చూసుకోవడమే సామాజిక స్పృహ అంటూ ఉదాహరణతో వివరించారు. జాగృతి కార్యకర్తలు ఈ స్పృహతో సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. బయట కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, జాగృతి కార్యకర్తలు సంయమనం పాటించాలని సూచించారు. వల్గర్ భాషను వాడకుండా, విషయపరమైన పదునైన సమాధానాలు ఇవ్వగలిగినవారే నిజమైన నేతలు అవుతారని వివరించారు. మహాత్మా గాంధీ చెప్పిన అహింసా సిద్ధాంతాన్ని పాటించాలనీ, ధైర్యానికి ఉదాహరణగా సుభాష్ చంద్రబోస్ ని మనసులో ఉంచుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏ ప్రయోజనాల కోసం కాదని, కేవలం సమాజానికి మంచి నాయకత్వం అందించాలనే దృష్టితోనే జరుపుతున్నామని ఆమె స్పష్టం చేశారు. ఎవరైనా నాయకత్వం పొందాలనుకుంటే.. జాగృతి వాళ్ల వెంట నిలుస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల మహిళలు, యువత రాజకీయంగా ఎదగడానికి జాగృతి ఒక గొప్ప వేదికగా మారుతుందని ఆమె పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ఎక్కడైనా చర్చకు సిద్ధమే

**కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం**

**మంత్రివర్గలో బీసీలకు పెద్దపీట వేయాలి**

**బీజేపీ మెదక్ ఎంపీ రఘునంద్ రావు డిమాండ్**



హైదరాబాద్, జూలై 26 : బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారంపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ఆయన బహిరంగ సవాల్ విసిరారు. గత మూడు రోజులుగా ఎక్కడ చూసినా బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని రఘునందన్ రావు ధ్వజమెత్తారు.నాలుగున్నర దశాబ్దాలలో బీజేపీ బీసీలకు ఏం చేసిందో నేను చెబుతా. మరి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో పీసీసీ చీఫ్, విప్ ఆది శ్రీనివాస్ చెబుతారా అని రఘునందన్ రావు సవాల్ విసిరారు. తాను గణాంకాలతో చర్చకు వస్తానని, ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే మంత్రివర్గం మళ్ళీ ఏర్పాటు చేయాలని, బిసిలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉంటే ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం కరెక్టేనా ఆది సీనన్నా అని ప్రశ్నించారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ 250 మందిని ముఖ్యమంత్రులను చేస్తే అందులో 43 మంది మాత్రమే ఓబీసీలు ఉన్నారని తెలిపారు. అదే బీజేపీ 68 మంది ముఖ్యమంత్రులను చేస్తే అందులో 21 మంది ఓబీసీలు ఉన్నారని పేర్కొన్నారు. అంటే, బీజేపీ 31 శాతం ఓబీసీలను సీఎంలుగా చేసింది, కాంగ్రెస్ పార్టీ 17 శాతం మందిని మాత్రమే సీఎం చేసిందని వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీకి బండి సంజయ్ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నారని పేర్కొన్నారు.ఎన్‌డీఏ కూటమిలో 20 మంది ముఖ్యమంత్రులు ఉంటే ఐదుగురు ఓబీసీలు, ముగ్గురు ఎస్టీలు, ఇద్దరు మైనార్టీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారని తెలిపారు. మన్మోహన్ సింగ్ క్యాబినెట్‌లో కేవలం ఇద్దరు ఓబీసీలు మంత్రులుగా ఉంటే, మోడీ క్యాబినెట్‌లో 21 మంది ఓబీసీలు మంత్రులుగా ఉన్నారని గణాంకాలు చెప్పారు.దేశానికి రాష్ట్రపతిగా దళితులను, గిరిజనులను చేసిన ఘనత బీజేపీదని రఘునందన్ రావు అన్నారు. తెలంగాణకు రెండు కేంద్ర మంత్రి పదవులు ఇస్తే, అందులో ఒక బీసీకి మంత్రి పదవి ఇచ్చామని గుర్తుచేశారు. ఇకపోతే కేటీఆర్, ఎంపీ సీఎం రమేష్ ఎపిసోడ్ పై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేటీఆర్ బీజేపీ ఎంపీలపై బట్ట కాల్చి మీద వేశాడని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో కేటీఆర్ మొదట కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తనపై ఆరోపణలు చేశారని రఘునందన్ రావు గుర్తుచేశారు.



# రేవంత్ కట్టుబానిసలుగా తెలంగాణ పోలీసులు

**వారు గడ్డి తింటున్నారా.. అన్నం తింటున్నారా**

**మా ప్రభుత్వం రాగానే వారి లెక్కలు తేలుస్తాం**

**బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జూలై 26:** తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఎవరు సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టుబానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. తెలంగాణ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీ–ఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీ–ఆర్ సూచించారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల తీరుపై వర్కింగ్ కేటీఆర్ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని పోలీసులను ఉద్దేశించి అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మిత్తితో సహా జవాబు చెబతామని హెచ్చరించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్టయి పోలీస్ స్టేషన్‌లో ఉంటే ఆయనింటికి పోలీసులు వెళ్లారని కేటీఆర్ తెలిపారు. గెల్లు భార్య ఫోన్ ఇవ్వనని చెప్పినందుకు ఆమెపై అటెంప్ట్ మర్డర్ కేసు పెట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ చెప్పే మొహబ్బత్ కా దుఖాన్ ఇదేనా అని నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. రేవంత్ రెడ్డికి బానిసలా పనిచేస్తున్న అధికారులను హెచ్చరించారు. మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని.. మిత్తీతో సహా జవాబు చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. మూసీలో లక్షన్నర కోట్ల కుంభకోణం బయటపెడితే సీఎం రేవంత్ రెడ్డి లాగు తడిసిందని అన్నారు. మనం పోరాటం చేస్తేనే మూసీ కుట్రలు ఆగాయని చెప్పారు. లగచర్లలో రేవంత్ రెడ్డి అల్లుడి కంపెనీ కోసం గిరిజనుల భూములు లాక్కోవడానికి కుట్రలు పన్నారని విమర్శించారు. లగచర్ల ఆడబిడ్డలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూములపై పోరాటం చేసింది విద్యార్థులేనని అన్నారు. మీ పోరాటాలకు మన లీగల్ సెల్ అండగా నిలిచిందని తెలిపారు. పోరాడిన వారికే రాజకీయంగా అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు. లీగల్ సెల్ ద్వారా జిల్లాల వారీగా విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

# నేతలకన్నా పార్టీయే సుప్రీం

**కాంగ్రెస్ బీసీ పాలిటిక్స్ పేరుతో మోసం.. ● బీజేపీ అధ్యక్షుడు**



**మహబూబ్‌నగర్, జూలై 26:** బీజేపీలో ఎంత పెద్ద నాయకుడైన సరే పార్టీనే సుప్రీమని తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్ రావు స్పష్టం చేశారు. పార్టీ ముందు అంతా ఒక్కటేనని అన్నారు. శనివారం రామచందర్ రావు మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్సీగా నన్ను గెలిపించిన పాలమూరు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. పాలమూరు నుంచి ఇంకా వలసలు తగ్గలేదని.. పాలమూరు జిల్లా బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని పట్టించుకోవాలని కోరారు. కాంగ్రెస్ కులగుణన ఒక బూటకమని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం ప్రజలన మోసం చేయడమేనని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తేల్చి చెప్పారు. బిసిల పేరు చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఎలా ఇస్తారని అన్నారు. దీనికి బిజెపి వ్యతిరేకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తిరగటమే సరిపోయిందని.. రాష్ట్రంలో పరిపాలనా ఆటకెక్కిందని దుయ్యబట్టారు. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి రేవంత్ రెడ్డికి లేనే లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లా భవిష్యత్‌లో బీజేపీ అడ్డాగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు.

# నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







# భాగ్యనగర సౌభాగ్యం నిలిపేదెలా?!

చిన్న వర్షం వచ్చినా హైదరాబాద్ రోడ్లు వరదలను తలపిస్తున్నాయి. మామూలు రోజుల్లో ట్రాఫిక్ చిర్రెత్తు కొప్పేలా చేస్తోంది. ఎక్కడికి వెళ్లాలన్నా ఇబ్బందిగా మారుతోంది. వర్షం వస్తే నరకం కనిపిస్తోంది. హైదరాబాద్ విస్తరిస్తున్నా అందుకు తగ్గట్లుగా డ్రైనేజీని ఆధునీకరించడం లేదు. అలాగే వానవస్తే నీరు పోయేలా చేయడం లేదు. వేలకొట్ల ఆదాయం వస్తున్నా నగరం అభివృద్ధి విషయంలో పాలకులు శ్రద్ధ వహించడం లేదు. కెసిఆర్ హైదారాబాద్ గురించి కాకమ్మ కబుర్లు ఎన్నో చెప్పారు. హుస్సేన్ సాగర్‌ను కొబ్బరినీళ్లలా తయారు చేస్తానని ప్రగల్భాలు పలికారు. దాదాపు పదేళ్ల అధికారంలో ఉన్నా ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తోంది. అయినా ఎలాంటి పురోగతి కానరావడం లేదు. ప్రజలు బుజ్జగించే పనులు తప్ప కఠినంగా నగర సుందరీకరణ, ట్రాఫిక్ ఫ్రీ రోడ్లను అభివృద్ధి చేయడం లేదు. హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం కావాలి. ప్రధానంగా మురుగునీరు, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు,ట్రాఫిక్ సమస్యలు ఎప్పటినుంచో వేధిస్తున్నాయి. నగరంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేసేస్తున్నారు. ఈ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. చెత్తను వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ పడేసే విధానాలకు స్వస్తి పలకాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. దీనికితోడు నగరంలో రోడ్లపై వెలసిన ఆలయాలు,దర్గాలు, ఇతర కట్టడాల తొలగింపుపై కఠిన చర్యలకు ఉపక్రమించాలి. లేకుంటే అవి రోడ్లకు అడ్డంగా ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. వీటి గురించి ఏ పార్టీ వారు కూడా మాట్లాడం లేదు. మత కట్టడాలను తొలగించడం పాపమనా లేక, పార్టీలకు భయపడో కానీ వాటి జోలికి వెళ్లడం లేదు. హైదరాబాద్‌తో అనుబంధం ఉన్న వారిని, రాజకీయ పార్టీలను కూర్చోబెట్టి ఈ సమస్యలపై చర్చించాలి. రోడ్డు మధ్యలో ఉన్న ప్రార్థనా స్థలాలు, దర్గాల తొలగింపు అనివార్యం కావాలి. నగర సుందరీకరణ, విస్తరణలో వీటి తొలగింపు అత్యంత ముఖ్యం. అలాగే నాలా ఆక్రమణలో ఉక్కుపాదం మోపాలి. హైడ్రా కొంతమేర కూల్చివేతలు చేపట్టడం ఆహ్వానించదగ్గదే. అయితే నాలాల ఆక్రమణలను పెద్ద ఎత్తున తొలగించాలి. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేసుకోవాలి. వర్షం వస్తే కాలనీలు మునిగే పరిస్థితి నుంచి బయటపడేలా ప్రణాళికలు సిద్ధం చూసుకోవాలి. హైదరాబాద్ రూపు రేఖలు మారబోతున్నాయన్న విశ్వాసం ప్రజల్లో కలగాలి. ప్రజలను కూడా ఇందులో భాధ్యులను, భాగస్వాములను చేయాలి. ఇప్పటికే శివారు ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాయి. తెలంగాణకు మణిహారమైన హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం రేవంత్ రెడ్డి పదేపదే చెప్పడం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలి. నగరంలో పారిశుద్ధ్య, మురుగు నీటి, తాగునీటి సమస్యలు గత కొన్నేళ్లుగా నిర్లక్ష్యానికి గురైనట్లు ఎవరైనా అంగీకరించాల్సిందే. భాగ్యనగరాన్ని మరింత ప్రణాళికా బద్ధంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. దీనికితోడు మెట్రో విస్తరణ, మూసీ సుందరీకరణతో నగర రూపురేఖలు మారుతాయి. పట్టణ విపత్తుల నివారణకు, వాటిని ఎదుర్కొనే దానికి తీసుకోవాల్సిన చర్యలను చేపట్టడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొని తక్షణ రక్షణ చర్యలు తీసుకొనే విషయంలో జాతీయ, రాష్ట్రేతర సంస్థలతో సమన్వయం చేసుకోవాలి. ఇప్పుడు హైడ్రా తన పనిని వేగంగా చురుకుగా చేపట్టడం కలిసి వస్తోంది. అలాగే అన్యక్రాంతం అయిన భూములను పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇకపోతే ప్రధానంగా నగరంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పాటు శివారు ప్రాంతాలు విస్తరించి, నగరంలో కలిసి పోవడం, పట్టణీకరణ విషయంలో క్రమపద్ధతి లేకపోవడంతో నగరం నరకకూపంగా మారుతోంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా సుమారు 110 చదరపు కి.మీల పట్టణ ప్రాంతం పునరుజ్జీవనం చేస్తామని సిఎం రేవంత్ పదేపదే ప్రకటించారు. అలాగే, నదీ తీర ప్రాంతంలో క్రొత్త వాణిజ్య, నివాస కేంద్రాలు వెలిసి, పాత హెరిటేజ్ ప్రాంతాలు క్రొత్తదనాన్ని సంతరించు కుంటాయి. ఇకపోతే జీహెచ్‌ఎంసి పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఎయిర్ పోర్ట్ వరకూ మెట్రో విస్తరణ సాకారమయితే మరింత సౌకర్యంగా ఉంటుంది. పాత నగరానికి మెట్రో విస్తరణ, మల్టీ మోడల్ సబర్బన్ రైలు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ వంటివన్నీ కూడా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేవే. ఇకపోతే నగరంలో విలువైన భూములు అన్యాక్రాంతం అయినా గత పదేళ్లుగా పట్టింపు లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములు ఏ విధంగానైతే అన్యాక్రాంతమయ్యాయో, స్వరాష్ట్రంలో దానికి రెట్టింపు భూ విధ్వంసం జరిగింది. అనాటి గొలుసుకట్టు చెరువులు చాలా మాయం చేసి, కొండలు, గుట్టలను పిండి చేసి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చేసి అమ్మేశారు. గత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములకు రక్షణగా ఉండే వీఆర్‌ఓ, వీఆర్‌ఏలను రెవెన్యూశాఖ నుంచి దూరం చేయడంతో కబ్జాలకు ప్రభుత్వమే ఉసిగొలిపినట్లయ్యింది. అధికార అండతో విలువైన భూములను కాజేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో జరిగిన భూ విధ్వంసంపై దృష్టి పెట్టి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడేందుకు హైడ్రా చేస్తున్న కృషికి అందరూ తోడ్పాటు అందించాలి. జీహెచ్‌ఎంసీ పరిధిని ఔటర్ రింగు రోడ్డు వరకు విస్తరణ చేయడంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున, జీహెచ్‌ఎంసీతో పాటు ఔటర్ వరకు ఉన్న ప్రాంతాలు హైడ్రా పరిధిలోకి వచ్చాయి. చెరువుల కబ్జాలకు అడ్డుకట్ట వేయడం, ప్రభుత్వ స్థలాల పరిరక్షించడం, అక్రమ నిర్మాణాలను నియంత్రించడంలో ప్రధాన భూమికను పోషించనుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు విపత్తుల నిర్వహణలోనూ అది కీలకం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ పరిధిలో వేలాది ఎకరాల ప్రభుత్వ, చెరువు, వక్ఫ్, దేవాదాయ శాఖ, పార్కులు, ఇనాం భూములు కబ్జాదారుల చెరల్లో ఉన్న విషయం తెలిసిందే. గత కొన్నేళ్లుగా ఈ ఆక్రమణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇంకా చెరువులు, కుంటలు, నాలాలు, ప్రభుత్వ భూములు కబ్జా పాలవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యం లో కబ్జాదారుల బారి నుంచి సర్కారు భూములకు విముక్తి కల్పించడంతోపాటు ఇకముందు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం కోసం హైడ్రా చేపట్టిన పనులను స్వాగతించాలి. ఈ నేపథ్యంలో చెరువులు, కుంటల కబ్జాలపై వచ్చే ఫిర్యాదుల మీద హైడ్రా తక్షణమే స్పందిస్తుంది. హైదరాబాద్ నగరంలో శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాలతో ప్రభుత్వ రికార్డులను ఆధారంగా చేసుకొని హైడ్రా అధికారులు నీటిపారుదల, రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి సర్వే చేసి ఆక్రమిత భూముల వివరాలను వెలికితీసి, అక్రమ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. నగరంతో పాటు నగర శివారు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గించేలా పోలీసులతో సమన్వయం చేయాలి. ప్రధాన రహదారుల పక్కన ఫుట్‌పాత్‌లపై శాశ్వత ఆక్రమణల తొలగింపుపై ప్రత్యేక దృష్టిసారించాలి. వరద నిర్వహణ కాకుండా జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేసిన బృందాల పనితీరును క్షేత్రస్థాయిలో నిరంతరం అప్రమత్తం చేయాలి. నిర్దిష్టమైన బృహత్ లక్ష్యంతో సాగితేనే హైదరాబాద్ మంచి నగరంగా రాణించగలదు.

# భారత సైనిక వ్యవస్థ మరింత పటిష్టం

- భవిష్యత్ ముప్పును ఎదుర్కొనేలా వ్యూహం
- దళాలతో కలిపి ప్రత్యేంగా రుద్ర విభాగం
- సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి

**న్యూఢిల్లీ, జూలై 26:** పాక్‌తో యుద్ధం, చైనాతో సరిహద్దు వివాదాల నేపథ్యంలో భారత సైన్యం ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ బలోపేతం అవుతోంది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో మన బలగాల సత్తా చాటాయి. అయితే దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో శత్రుమూకల ఆట కట్టించేలా భారత సైన్యంలో ఓ శక్తిమంతమైన దళం ఏర్పాటైంది. భవిష్యత్తు ముప్పును ఎదుర్కొనేలా 'ఆల్ ఆర్మ్స్ బ్రిగేడ్'ను ఏర్పాటుచేసినట్లు సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. దీనికి 'రుద్ర' అని పేరు పెట్టినట్లు తెలిపారు. శనివారం 'కార్గిల్ విజయ్ దివస్ ' సందర్భంగా ఆయన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రుద్ర ఏర్పాటును ప్రస్తావించారు. భారత సైన్యం ప్రస్తుత సవాళ్లను విజయవంతంగా ఎదుర్కోవడంతో పాటు– భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు– జనరల్ ద్వివేది వెల్లడించారు. పదాతిదళం, యాంత్రిక పదాతిదళం, సాయుధ యూనిట్లు– ఫిరంగిదళం, ప్రత్యేక దళాలు, మానవరహిత వైమానిక వ్యవస్థలు వంటి వ్యవస్థలతో కూడిన దళం ఇదని వెల్లడించారు. అన్ని దళాలకు ఇందులో భాగస్వామ్యం ఉంటుంది. సరిహద్దులోని శత్రువుల వెన్నులో వణుకు పుట్టించేందుకు భైరవ్ అనే లైట్ కమాండో బెటాలియన్ యూనిట్లను కూడా ఏర్పాటు– చేసినట్లు– తెలిపారు. కాగా.. ఇప్పటికే రెండు పదాతిదళ



బ్రిగేడ్‌లు రుద్రలో భాగమైనట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈసందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి కూడా ఆయన మాట్లాడారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశం మొత్తాన్ని కలచివేసిందన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ చేపట్టి ఉగ్రవాదాన్ని సహించేది లేదనే గట్టి సందేశాన్ని పాకిస్థాన్‌కు ఇచ్చామన్నారు. దేశ ప్రజల విశ్వాసం, ప్రభుత్వం ఇచ్చిన స్వేచ్ఛ కారణంగా ఇది సాధ్యమైందన్నారు. మన ఐక్యత, సార్వభౌమత్వాన్ని సవాలు చేయడంతో పాటు– ప్రజలకు హాని చేయాలని చూసేవారికి ఇది సరైన సమాధానం చెప్పిందన్నారు. పాక్‌లోని ఉగ్రమూకల సదుపాయాలను నేలమట్టం చేయడంతో పాటు– ఆ దేశ దుందుడుకు చర్యలను కూడా అరికట్టామన్నారు. భారత్ నిర్ణయాత్మకమైన విజయం సాధించిందని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది. కార్గిల్ యుద్ధం నాటి చిత్రాలతో ప్రత్యేక వీడియోను రూపొందించింది. ఆ వీడియోను వాయుసేన తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అమరవీరుల ధైర్యం, త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొంది. 1999 మే–జులై మధ్య భారత్, పాకిస్థాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగిన విషయం తెలిసిందే. ముజాహిదీన్ల ముసుగులో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి చొచ్చుకు వచ్చిన శత్రు సైన్యాలు కార్గిల్‌లో ఖాళీగా ఉన్న కీలక స్థావరాలను వశం చేసుకున్నాయి. వీరి ఆక్రమణను తెలుసుకున్న భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్'ను ప్రారంభించి.. ఎదురుదాడి చేసి స్థావరాలను తిరిగి సొంతం చేసుకుంది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జులై 26న కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించుకుంటూ అమరవీరులకు నివాళులర్పిస్తున్నారు.

# కార్గిల్ యుద్ధవీరుల సంస్మరణ

## నివాళి అర్పించిన రాష్ట్రపతి, ప్రధాని






**న్యూఢిల్లీ, జూలై 26:** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు. నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృ భూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టుదలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ త రాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజ లకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వం గా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్లు అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోడీ


## గ్లోబర్ లీడర్ సర్వేలో ప్రధాని టాప్

**న్యూఢిల్లీ, జూలై 26:** ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు. సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం.1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు– ప్రపంచవ్యాప్తంగా మిలియన్‌ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. మార్నింగ్ కన్సల్ట్ నిర్వహిస్తున్న సర్వేల్లో మోదీ 2021 నుంచి ప్రథమ స్థానంలోనే కొనసాగుతున్నారు. సర్వేల్లో ప్రధానికి మద్దతుగా నిలుస్తున్న వారి సంఖ్య 70 శాతానికి పైగానే ఉంటోంది. 2022 సర్వేలో కూడా 13 ప్రపంచం నేతల్లో జనాదరణ పరంగా ప్రధాని టాప్‌లో నిలిచారు. ఇక 2023 నాటి సర్వేలో ఆయన అప్రూవల్ రేటింగ్స్ 76 శాతానికి ఎగబాకాయి. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సర్వేలో విశ్వసనీయత రేటింగ్స్ గరిష్ఠంగా 78 శాతాన్ని తాకాయి. ఇక తాజా సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీ–నా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు. ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.



# బీహార్‌లో మరో దారుణ ఘటన

## అంబులెన్స్‌లో నిస్సహాయ యువతిపై అత్యాచారం



**పాట్నా, జూలై 24:** అసెంబ్లీ ఎన్నికల ముందు బీహార్‌లో మరో దారుణం వెలుగు చూసింది. ఈ మధ్య వరుస హత్యలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. తాజాగా అంబులెన్స్‌లో ఓ యువతిపై ఇద్దరు సామూహిక అత్యాచారానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. బీహార్‌లోని బోధ్‌గయ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జూలై 24న బీఎంపీ–3 పరేడ్ గ్రౌండ్‌లో హోం గార్డు నియామకాలు జరిగాయి.. రేసులో పాల్గొన్న ఒక యువతి స్పృహ కోల్పోయింది. అక్కడే ఉన్న అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. అయితే ఇదే అదునుగా భావించిన అంబులెన్స్ డ్రైవర్, టెక్నీషియన్.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే జరిగిన ఘోరాన్ని బాధితురాలు పోలీసులకు తెలిపింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు విఆరణ చేపట్టారు.



# మణిపూర్‌లో భద్రతా బలగాల దాడులు

## పలు ప్రాంతాల్లో భారీగా ఆయుధాలు స్వాధీనం

**ఇంఫాల్, జూలై 26:** మణిపూర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. ఆ రాష్ట్రంలో గత రెండేళ్లుగా కొనసాగుతున్న హింసనను అడ్డుకుని, శాంతిభద్రతలను పునరుద్ధరించే లక్ష్యంతో చేపట్టిన ఆపరేషన్‌లో భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాష్ట్రంలోని 5 లోయ ప్రాంత జిల్లాల్లో నిర్వహించిన ఆపరేషన్లలో భారత ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా సమాచారం మేరకు ఆపరేషన్ నిర్వహించినట్లు ఐజీ కబీబ్ తెలిపారు. మణిపూర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఇంఫాల్ తూర్పు, ఇంఫాల్ పశ్చిమ, తౌబాల్, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాల్లో సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. 90 గన్స్, 728 రౌండ్ల మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆయుధాలలో మూడు ఆఔ సిరీస్ రైఫిల్స్, ఒక16 రైఫిల్, ఒక లైట్ మెషిన్ గన్, ఐదు రైఫిల్స్, నాలుగు సెల్ఫ్–లోడింగ్ రైఫిల్స్, .303 క్యాలిబర్ నాలుగు రైఫిల్స్, ఏడు పిస్టల్స్ ఉన్నాయి. 20 కార్బైన్‌లు, ఎనిమిది రైఫిల్స్, 20 సింగిల్ బోర్ యాక్షన్ గన్‌లు, మూడు యాంటీరియోట్ గన్‌లు, ఒక లాథోడ్ గన్, మూడు డబుల్–బ్యారెల్ గన్‌లు, ఆరు బోల్ట్ యాక్షన్ గన్‌లు, మూడు రెండు అంగుళాల మోర్టార్‌లు, స్థానికంగా తయారు చేసిన పైప్ గన్ ఉన్నాయి. ఇవే కాకుండా గ్రెనేడ్స్, మోర్టార్ షెల్స్, ఐఈడీలు, ట్యూబ్ లాంచర్లు, మ్యాగజైన్స్, వైర్‌లెస్ హ్యాండ్ సెట్స్ ఉన్నాయి.

# నకిలీ సర్టిఫికెట్ల ముఠా పట్టివేత

**హైదరాబాద్, జూలై 26:** నగరంలో నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిని శంషాబాద్ పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు కేపీహెచ్‌బీలోని శ్రీ వ్యాస కన్సల్టెన్సీ పేరుతో నకిలీ బీకాం, బీటెక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ఆకాసపు హరీష్, మావూరి మహేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరికి విజయవాడకు చెందిన మోహన్ అనే వ్యక్తి సహాయం చేసినట్లు పోలీసులు వివరించారు. సర్టిఫికెట్ల కోసం డబ్బులు వసూలు చేసి, అసలు ధ్రువపత్రాల్లేకుండానే 46 మందికి నకిలీ సర్టిఫికెట్లు, 24 మంది వీటి ద్వారా విదేశాలకు ప్రయాణం చేశారని పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి 2 మొబైల్ ఫోన్లు, ఒక డెస్క్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా విదేశీ వీసాలు పొందిన అభ్యర్థుల కోసం వివరాలు సేకరిస్తున్నారు. అనంతరం నిందితులను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
27 జూలై 2025
హైదరాబాద్


# శ్రావణ 'వెకేషన్'లో 'వెజ్ కోడి'!

## నెలరోజులపాటు 'శ్రావణ పూజల సీజన్'

'సెలవు' దొరకడంతో 'జల్సా' చేస్తోన్న కోడిగాళ్లు.. బకరగాళ్లు

'చికెన్' ప్రియులు 'వెజ్' భోజనంలో 'నాన్-వెజ్' చూసుకోక తప్పదు

రైడింగ్.. స్విమ్మింగ్ పూల్లలో ఫుల్ ఎంజాయ్

'శ్రావణమాసం' సందర్భంగా 'నేటి సాక్షి' 'ఫన్-డే' కథనం



'శ్రావణమాసం'.. అతివలకు పూజల సీజన్.! ఇంట్లో ఎలాంటి 'నీస్-కౌస్' వండరు. మగాళ్లు ఇంట్లోనే కాదు.. బయట కూడా తినరు. ఫంక్షన్లు చేయరు.. చేసినా తినడానికి వెళ్లరు.. తిన్నా.. నాన్-వెజ్ కాకుండా ఓన్లీ వెజ్ తో ఇదే 'నాన్-వెజ్' అనుకుంటూ కడుపు సగమే నింపుకుని 'శ్రావణమాసం' ఎప్పుడైపోతదని 'చికెన్-మటన్'ల కూర రుచులను ఊహించుకుని నోట్లో నీరు ఊరించుకుంటున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 'కోడిగాడు', తోటి 'బకరాగాడు'.. 'ఫిష్షుగాడు' తమతమ 'ఫ్యామిలీల'తో 'ఫన్నీ'గా 'శ్రావణ ట్రిప్' వేశారు. కాగా, 'నాన్-వెజ్' ప్రియులు మాత్రం 'వెజ్ లోనే నాన్ వెజ్' చూసుకుంటూ దిగులుగా శ్రావణం ఎప్పుడు ఎల్లి'పోతుందా'ని క్యాలెండర్ లో మొహం పెట్టేసుకున్నారు దిగిలుగా!

రాధారపు నర్సయ్య
(నేటి సాక్షి, కోరుట్ల)













# ప్లాస్టిక్ నిరంతరణకు సహకరించాలి

- పలు షాపులలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు
- సుమారు 2 లక్షల రూపాయల విలువగల ప్లాస్టిక్ ను స్వాధీనం
- బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల) జూలై 26 :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలో బాపట్ల జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారైన జె.వెంకట మురళి ఆదేశాలను అనుసరించి శనివారం ఉదయం నుండి వ్యాపార సముదాయాలపై, బార్ అండ్ రెస్టారెంట్ లపై, ఫ్యాన్సీ మరియు హెూల్ సేల్ ప్లాస్టిక్ దుకాణాలపై మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి సూచనల మేరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.రాయల్ క్వీన్ బార్ అండ్ రెస్టారెంట్ సందులో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ వారి గోడౌన్ నందు భారీగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల నందు సుమారు 3 టన్నుల ప్లాస్టిక్, సుమారు 2 లక్షల రూపాయల విలువగల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని గుంటూరులోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు పంపడం జరుగుతుంది. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే అనేక పర్యాయాలు సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై హెూల్ సేల్ దుకాణదారులకు, వ్యాపార సముదాయాల యజమానులకు మరియు పట్టణ ప్రజలకు, అవగాహన కల్పిస్తున్నప్పటికీ సదరు యజమానులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు.ఈ ఒక్కరోజే ఒక్క దుకాణంలోని ఈ విధంగా భారీ స్థాయిలో నిలవలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనార్థాలను గురించి ఎన్నోసార్లు అవగాహన కార్యక్రమాల ద్వారా బహిరంగ సభల ద్వారా సోషల్ మీడియా ద్వారా మరియు ప్రసార సాధనాల ద్వారా ప్రచారం చేసామన్నారు భవిష్యత్ తరాల్లో దానివల్ల కలిగే తన సంభవాలను గూర్చి తెలియజేశామన్నారు అయినను నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారన్నారు.భవిష్యత్తరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా దాని నిషేధం లో అందరం చేయి చేయి కలిపి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం దిశగా అడుగులు వేద్దాం అన్నారు. ఇదేవిధంగా మరొకమారు తనిఖీలు చేసి దుకాణాల నందు నిల్వలు ఉన్న ఎడల సదరు దుకాణాలను సీజ్ చేసి క్రిమినల్ కేసులకు కూడాను వెనుకాడేది లేదని హెచ్చరించారు.ఈ తనిఖీలు చేసిన వారిలో శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్ , సి.హెచ్ కరుణ , పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# మాజీ సైనికుల ఆధ్వర్యంలో కార్గిల్ వీరులకు ఘన నివాళులు

- రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు



**నేటి సాక్షి ప్రతినిధి,( బాపట్ల) జూలై26 :**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర బాపట్ల మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్గిల్ విజయోత్సవ వేడుకలలో పాల్గొని, భారతీయులు అందరికీ కార్గిల్ విజయ్ దివస్ శుభా కాంక్షలు తెలియ జేసి, కార్గిల్ అమర వీరులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మాజీ సైనికులు పాల్గొని ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, 1999 వ సంవత్సరంలో పాకిస్తాన్ ఆర్మీ దుర్మార్గంగా ఆక్రమించుకున్న భారతదేశ భూభాగాన్ని వీరోచితంగా పోరాడి వందల మంది సైనికులు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా అర్పించి, వేల మంది పాకిస్తానీయులను మట్టుబెట్టి కార్గిల్ కొండ ప్రాంతం లోని మన భూభాగాన్ని తిరిగి కైవసం చేసుకున్న రోజును (26 జులై 1999) దేశ వ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటారు అని తెలియ జేశారు. కార్గిల్ అమర వీరులకు ఘనమైన నివాళులు మరియు జోహార్లు అర్పించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ అసువులు బాసిన బాపట్ల జిల్లా చందోలు గ్రామానికి చెందిన మొహమ్మద్ హాజీ బాషా మరియు నిజాంపట్నం గ్రామానికి చెందిన మస్తాన్ వలి ల చిత్ర పటాలకు పూలమాలలతో ప్రత్యేకమైన నివాళులు అర్పించారు. బాపట్ల జిల్లా హెడ్ క్వార్టర్స్ లో వార్ వె-ంమోరియల్ కు మరియు మాజీ సైనికుల ఆఫీసు కోసం కొంత భూమిని కేటాయించాలి అని కోరారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులను వారి కుటుంబ సభ్యులను గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుంది అని బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి చెప్పారు. అనంతరం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి, కార్గిల్ అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ...భారతమాతకు జేజేలు పలుకుతూ జాతీయ జెండాలతో మున్సిపల్ ఆఫీసు దగ్గర త్రవ్వ కాలువ సెంటర్ లో ఉన్న మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ APJఅబ్దుల్ కలాం విగ్రహం వరకు కార్గిల్ విజయ్ దినోత్సవ ర్యాలీ నిర్వహించి స్వర్గీయ అబ్దుల్ కలాం విగ్రహానికి కూడా పూలమాలలతో నివాళులు అర్పించి కార్గిల్ విజయోత్సవ ర్యాలీని ముగించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీ పీతా సారధి, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, జిల్లా కోశాధికారి షేక్ నిజాముద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు ఏమినేని తిరుపతి రావు, తోట దుర్గా రావు, వల్లూరి భావన్నారాయణ, కె ఆంజనేయులు, పి రాధాకృష్ణ మూర్తి, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, వెంకట కృష్ణా రెడ్డి, %ూం% నరసింహారావు, బోలగాని శ్రీనివాసరావు, బసివి రెడ్డి, మునిపల్లె శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్, గిరి, పర్వతరెడ్డి రామాంజనేయులు మొదలగు మాజీ సైనికులు మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, సీనియర్ బీజేపీ నాయకులు బాబు నాగేంద్ర, కరిముల్లా, తిలక్, నారాయణ, పేరి రెడ్డి, బిఎస్పీ ఇంచార్జి గుదే రాజారావు మొదలగు వారు పాల్గొన్నారు.

# బిజెపి మోదీ పాలనకు ప్రజల మద్దతు



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిజెపి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు కొలిపాక రాజు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి కన్నబోయిన ఓదెలు ముఖ్య అతిథిగా హాజరై, మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుచుకోవాలని పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు.ఓదెలు మాట్లాడుతూ పేదలకు మోదీ పాలనపై విశ్వాసం ఉందని, కేంద్ర పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతకాని పాలనపై ప్రజల్లో నిరాశ ఉందని, వచ్చే ఎన్నికల్లో బిజెపికి పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని బీజేపీ కార్యకర్తలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండాలని కరివేద మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.మండల అధ్యక్షుడు కొలిపాక రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, 420 హామీల మోసం ప్రజలకు స్పష్టంగా అర్థమైందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు.ప్రజలు మోదీ ప్రభుత్వ పనితీరుపై నమ్మకంతో ఉన్నారని, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర నిధుల వల్లనే సాధ్యమైందని తెలిపారు. దాదాపు రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుని ఏ ప్రయోజనం చేయలేదన్నారు. అరకొర పథకాలతో దృష్టి మళ్లించడమే వారి పని అని విమర్శించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయపథంలో ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి బోయినపల్లి అనిల్ రావు సీనియర్ నాయకులు దొమ్మట రాములు, కొత్తపేట రామచంద్రం, గైని రాజు, బండిపెల్లి సునీత,సంగ రవి,తూముల రమేష్, గంప రవికుమార్,సాన వేణు, వడ్లూరి శ్రీనివాస్,బుర్ర క్రాంతి కుమార్, దీనబోయిన జగన్, జంగిటి కమలాకర్ రెడ్డి, పులి శ్రీకాంత్, కొరివి అమర్,ఒగ్గు కనకయ్య, అన్నాడి అజిత్ రెడ్డి, గంటి రాజమల్లు, కోరుకొప్పుల యాదయ్య,పోతుల నర్సయ్య,కంది రాజు ,బొప్పెన అజయ్,గంగుల ఎల్లం,కిషన్ రెడ్డి,వేణు, మహేందర్ రెడ్డి మండలం నాయకులు మరియు మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు

# చేనేత ఉద్యమ సూరీడు “ప్రగడ కోటయ్య’

నివాళులర్పించిన ఎమ్మెల్యే కొండయ్య మద్దులూరి మాల కొండయ్య



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా,(చీరాల)జూలై26 :** చేనేత రంగం పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ 'ప్రగడ కోటయ్య' కై దక్కుతుందని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య అన్నారు. శనివారం ప్రజాబంధు పగడ కోటయ్య జయంతి సందర్భంగా చీరాల మున్సిపల్ కార్యాలయంలో పగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య ,మున్సిపల్ చేర్మెన్ మించాల సాంబశివరావు,వైస్ చేర్మెన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘనా నివాళ్లర్పించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అబివృదికై గాక రైతాంగ ,బడుగుబలహీన వర్గాల అభ్యునతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు స్థాపించిన విషయాన్నిఎమ్మెల్యే కొండయ్య ఈసందర్భంగా ప్రత్యేకంగా గుర్తు స్థాపింపచేశారన్నారు. జీవితాంతం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత పోరాటం చేసిన ప్రగడ కోటయ్య చేనేత రంగ అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు .నాటికీ,నేటికీ వ్యక్తిగతంగానూ ,రాజకీయంగానూ అయన స్ఫూర్తితో ముందుకుసాగుతామన్నారు .ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# దుర్గ సముద్రంలో వైభవోపేతంగా బకాసురుని వధ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** తిరుపతి రూరల్ మండలంలోని దుర్గ సముద్రంలో వెలసిన ద్రౌపది సమేత ధర్మరాజు దేవాలయం లో 43 వ వార్షిక మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఆలయ ధర్మకర్త , సర్పంచ్ మి మిట్టపల్లి ప్రసాద్ రెడ్డి , ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం దుర్గ సముద్రంలో పురవీధుల్లో భీముడు బండి కుంభం మీద ఎక్కి ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తిరుగుతూ గడప గడప లో మహిళలు అన్నం వండి బండి కుంభంలో వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందు నాట్యాలతో ఎంతగానో అలరించింది యువత టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు బకాసురుని వధ కార్యక్రమం సారాంశం ఏకచక్రపురం అనే అగ్రహారం బ్రాహ్మణ ఉంటారు దుర్యోధనుడు ఏకచక్రపురం ఇళ్ళు పాండవులు అందులో పెట్టడానికి శ్రీకృష్ణుడు భీమునికి తెలపడం ఆ ఇంట్లో నుంచి రాత్రి రాత్రే తప్పించుకుని వచ్చేసారు బ్రాహ్మణ కుటుంబంలో వెళుతున్న సమయంలో కన్నీరు మున్నీరుగా వారికి ఊరు ఊరంతా ఒక్కరోజు బండెడు అన్నం రెండు దునుపోతు ఒక మనిషి ని ఇచ్చేందుకు అంగీకరించారు అందులో భాగంగా ఆరోజు బ్రహ్మణుని ఇంటి వంతు రావడంతో వారు భాధ పడుతుంటారు వారి బాధను భీముడు గమనించి భీముని వెళ్ళి మొత్తం బండి అన్నం తినేసి ఖాళీగా పోవడం తో బకాసురునికి కోపం వచ్చి భీముడిపై దాడికి పాల్పడ్డారు దీంతో భీముడు ఎదురుతిరిగి బకాసురుని అంతమొందించారు ఇడింబాసుడు, బకాసురుని సంహరించడంతో గ్రామస్తులందరూ సంతోషంగా వ్యక్తం చేశారు ధర్మకర్త,సర్పంచ్ మిట్లపల్లి ప్రసాద్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు , గ్రామస్తులు ఉభయ దాతలు మిట్టపల్లి సిద్దారెడ్డి కుమారుడు మిట్టపల్లి దేశి రెడ్డిలు

# కాగజ్‌నగర్ రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 26 :** రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య. ఘటన చోటు చేసుకుంది కాగజ్‌నగర్ పట్టణం సంజీవయ్య కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్ పై శనివారం ఉదయం 3 గంటల సమయంలో సంజీవయ్య కాలనీకి చెందిన టైలర్ ఇగురపు శ్రీనివాస్ (వయసు సుమారు 40) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కారణాలు తెలియాల్సి ఉంది. కేసు విచారణలో కాగజ్‌నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ ఉన్నారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# ఇంగ్లాండ్ 669 ఆలౌట్

## భారత్‌పై 311 రన్స్ ఆధిక్యం!

ఇంగ్లండ్ వర్సెస్ భారత్ మధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో ఇంగ్లండ్ జట్టు భారీ స్కోరుతో చెలరేగింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారు జట్టు 669 పరుగులకు ఆలౌటైంది. నాలుగో రోజు శనివారం ఆటను 544/7తో ప్రారంభించిన ఇంగ్లాండ్... మిగతా మూడు వికెట్లతో మరో 125 పరుగులు జత చేసి ఆఖరికి 311 పరుగుల ఆధిక్యం సాధించింది. ఓవర్‌నైట్ స్కోరులో 77 పరుగులతో క్రీజులో ఉన్న కెప్టెన్ బెన్ స్టోక్స్ తన అద్భుత ఆటతీరుతో శతకం పూర్తి చేసి, 141 పరుగులు (198 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) సాధించాడు. బ్రైడన్ కార్స్ 47 పరుగులతో (54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లియామ్ డాసన్ 26 పరుగులతో తోడిచ్చారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్‌గా - జో రూట్ 150 పరుగులు (248 బంతుల్లో 14 ఫోర్లు) చేస్తూ మెరిశాడు. ఓపెనర్లు జాక్ క్రాలీ 84 (113 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్), బెన్ డకెట్ 94 (100 బంతుల్లో 13 ఫోర్లు) పరుగులు చేశారు. వన్‌డౌన్ ప్లేయర్ ఓలీ పోప్ 71 (128 బంతుల్లో 7 ఫోర్లు) కూడా కీలకంగా నిలిచాడు. భారత బౌలింగ్ విభాగంలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు తీసినప్పటికీ, భారీ స్కోర్‌ను అడ్డుకోవలేకపోయాడు. బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో రెండు వికెట్లు, అనంతు కాంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు. ఇంతలో బెన్ స్టోక్స్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఒకే టెస్టులో ఐదు వికెట్లు (5/72) పడగొట్టి, సెంచరీ (141) చేసిన ఐదో ఆటగాడిగా రికార్డుల్లోకి ఎక్కాడు. టెస్టు క్రికెట్‌లో 42 ఏళ్ల తర్వాత ఈ ఫీట్ సాధించడంతో, అతని ఘనత మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. గతంలో ఈ ఘనతను డెన్నిస్ అట్కిన్సన్ (1955), గ్యారీ సోబర్స్ (1966), ముస్తాక్ మహమ్మద్ (1977), ఇమ్రాన్ ఖాన్ (1983) మాత్రమే నమోదు చేశారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్, బుమ్రా, అన్షుల్ కంబోజ్ తలో వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఆధిక్యం ఇప్పటికే 186 పరుగులు చేరింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయవకాశాలు సన్నగిల్లాయి. డ్రా చేసుకోవడం మినహా భారత జట్టు ముందు మరో ఆప్షన్ లేదు. 225/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఓవర్‌నైట్ బ్యాటర్లు ఓలీ పోప్, జోరూట్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఈ జోడీ.. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఈ క్రమంలో ఓలీ పోప్ 93 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించగా.. జోరూట్ 99 బంతుల్లో అర్ధశతకాన్ని సాధించాడు. ఈ జోడీని విడదీసేందుకు శుభ్‌మన్ గిల్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. దాంతో ఇంగ్లండ్ 332/2 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలో వాషింగ్టన్ సుందర్‌కు బంతిని అందించిన శుభ్‌మన్ గిల్..ఆశించిన ఫలితాన్ని అందించాడు. ఓలీ పోప్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన సుందర్.. నాలుగో వికెట్‌కు నమోదైన 144 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. ఆ వెంటనే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను స్టంపౌట్ చేశాడు. అప్పటికే 80 ఓవర్లు పూర్తవ్వడంతో భారత్ కొత్త బంతిని తీసుకుంది. బెన్ స్టోక్స్‌తో జత కలిసిన జోరూట్.. తన జోరును కొనసాగించాడు. తనదైన శైలిలో బ్యాటింగ్ చేస్తూ పరుగుల మోత మోగించాడు. అన్షూల్ కంబోజ్ వేసిన 96వ ఓవర్ తొలి బంతిని బౌండరీకి తరలించిన జో రూట్ 178 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు స్టోక్స్ కూడా అతనికి అండగా నిలవడంతో ఇంగ్లండ్ 433/4 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇంగ్లండ్ తన దూకుడు కొనసాగించింది. స్టోక్స్ 97 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనికి క్రాంప్స్ రావడంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వెనుదిరిగాడు. క్రీజులోకి జెమీ స్మిత్ రాగా.. జోరూట్ 246 బంతుల్లో 150 పరుగుల మార్క్ అందుకున్నాడు. జోరూట్‌ను జడేజా స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చగా.. స్మిత్‌ను బుమ్రా కీపర్ క్యాచ్‌గా ఔట్ చేశాడు. దాంతో స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగాడు. క్రిస్ వోక్స్‌ను సిరాజ్ ఔట్ చేయగా.. లియామ్ డాసన్‌తో కలిసి స్టోక్స్ ఆచితూచి ఆడాడు. మరో వికెట్ పడకుండా మూడో రోజు ఆటను ముగించాడు.




# ఆసియా కప్ టోర్నీ షెడ్యూల్ వచ్చేసింది

## సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం

ఆసియాలోని క్రికెట్ టీమ్స్ ప్రతిష్టాత్మకంగా తీసుకునే ఆసియా కప్ 2025 తేదీలు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ టోర్నీని సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభించేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ నిర్ణయించింది. సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమై సెప్టెంబర్ 28తో ముగించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) వేదికగా ఈ టోర్నమెంట్ జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు. దుబాయ్, అబుదాబి నగరాల్లో ఆటగాళ్లకు ఆతిథ్యం ఇవ్వనున్నారు. అయితే ఈ సారి ఆసియా కప్ నిర్వహణ బాధ్యత భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)దే అయినప్పటికీ తటస్థ వేదికల్లో నిర్వహించేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ దేశంలో రాజకీయంగా, వీసాల పరంగా కొన్ని ఆంక్షలున్న నేపథ్యంలో ఈ టోర్నీని యూఏఈలో నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశారు. ఆసియా కప్ టోర్నీలో మొత్తం 8 దేశాల జట్లు పాల్గొంటాయి. వాటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, హాంకాంగ్, ఓమన్ జట్లు ఈ టోర్నీలో తలపడనున్నాయి. ఇందులోని మ్యాచ్‌లన్నీ టీ-20 ఫార్మాట్‌లో జరుగుతాయి. భారత్‌కు చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్ ఒకే గ్రూపులో ఉండే అవకాశం ఉంది. ఒకవేళ ఒకే గ్రూప్‌లో ఉంటే లీగ్ దశలో ఒక మ్యాచ్.. సూపర్-4లో మరోసారి ఇరుజట్లు తలపడే అవకాశం ఉంది. మరోవైపు ఇరు జట్లు ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు.

## 42 ఏళ్ల తర్వాత మాంచెస్టర్‌లో

# టీమిండియా చెత్త రికార్డ్

క్రికెట్‌లో రికార్డులు సృష్టించడం, తిరగరాయడం సహజం. అయితే కొన్ని రికార్డులు మాత్రం ఏ జట్టు కూడా కోరుకోదు. ప్రస్తుతం మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత్ అలాంటి ఓ అనవసరమైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఈ టెస్టులో భారత ఓపెనర్లు సాయి సుదర్శన్, యశస్వి జైస్వాల్ ఇద్దరూ సున్నా పరుగులకే ఔట్ అయ్యి, 42 సంవత్సరాల క్రితం నమోదైన ఓ చెత్త రికార్డును సమం చేశారు. భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇలా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్లిద్దరూ ఒక్క పరుగు కూడా చేయకుండా ఔటవడం ఇది రెండోసారి మాత్రమే. చివరిసారిగా 1983లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో సునీల్ గవాస్కర్, కృత్తి వెంకట్రాఘవన్ సున్నా పరుగులకే వెనుదిరిగారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ టెస్టు మ్యాచ్‌లోనూ ఇలాంటి దుస్థితి భారత్‌కు ఎదురు కాలేదు. కానీ, మాంచెస్టర్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో యువ ఓపెనర్లు సాయి సుదర్శన్ (0), యశస్వి జైస్వాల్ (0) ఇద్దరూ ఇంగ్లాండ్ పేసర్ క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో కేవలం రెండు బంతుల్లోనే వీరిద్దరిని ఔట్ చేయడం ఈ అరుదైన, అనవసరమైన రికార్డు నమోదైంది. ఆశ్చర్యకరంగా, ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్ 61 పరుగులు, యశస్వి జైస్వాల్ 58 పరుగులు చేసి భారత జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం పూర్తిగా తడబడ్డారు. మొదటి ఓవర్ చివరి బంతికి జైస్వాల్, ఆ తర్వాతి ఓవర్ మొదటి బంతికి సుదర్శన్ ఔటవడంతో భారత శిబిరంలో ఆందోళన నెలకొంది. చారిత్రాత్మక ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో భారత్‌కు టెస్టుల్లో రికార్డు అంత బాగాలేదు. ఇక్కడ ఇప్పటివరకు భారత్ ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో ఓడిపోయి, ఐదు మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఈ నేపథ్యం, కీలకమైన సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉండటం, రెండో ఇన్నింగ్స్‌లో సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోవడం భారత జట్టుపై మరింత ఒత్తిడిని పెంచింది. ప్రస్తుతం సిరీస్‌లో వెనుకబడిన భారత్, ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే లక్ష్యంతో ఉంది. అయితే, ఓపెనర్ల ఘోర వైఫల్యం జట్టుకు ఆశించిన ఆరంభాన్ని ఇవ్వలేకపోయింది. మిగిలిన బ్యాట్స్‌మెన్‌లు ఎలా రాణిస్తారో, భారత్ ఈ ఒత్తిడిని తట్టుకుని నిలబడుతుందో లేదో చూడాలి. ఈ అనవసర రికార్డు భారత్ టెస్టు చరిత్రలో ఒక మరపురాని క్షణంగా నిలిచిపోతుంది.

# జో రూట్ సరికొత్త చరిత్ర



జో రూట్ శుక్రవారం నాల్గో టెస్ట్ మూడవ రోజున, భారత్‌పై 150 పరుగులు సాధించాడు. దీంతో కొత్త చరిత్ర సృష్టించాడు. రూట్ ఈ సమయంలో అనేక రికార్డులను బద్దలు కొట్టాడు. అతను ఇప్పుడు టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. అదే సమయంలో, అతను భారతదేశానికి వ్యతిరేకంగా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కూడా నిలిచాడు. రూట్ ఇంకా టెస్ట్ క్రికెట్‌లో మరిన్ని రికార్డులను బద్దలు కొడతాడు. కానీ భారత దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌లో ఒక రికార్డును కలిగి ఉన్నాడు, రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేడు. రూట్ టెస్ట్ క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్‌గా కోహ్లీ కంటే చాలా ముందుకు వెళ్ళాడు. కానీ అతను కెప్టెన్సీలో కోహ్లీ కంటే చాలా వెనుకబడి ఉన్నాడు. కెప్టెన్‌గా కోహ్లీ రూట్ కంటే ఎక్కువ మ్యాచ్‌లు గెలిచాడు. అదే సమయంలో, కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ, రూట్ కంటే ముందున్నాడు. రూట్ ఎప్పటికీ బద్దలు కొట్టలేని ఒకే ఒక్క రికార్డు ఇదే. ఎందుకంటే రూట్ ఇప్పుడు ఇంగ్లాండ్ కెప్టెన్సీని వదిలేశాడు. అదే సమయంలో కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. కోహ్లీ 68 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు, ఇందులో టీమ్ ఇండియా 40 సార్లు విజయం సాధించింది. కేవలం 17 మ్యాచ్‌లలో మాత్రమే అతను ఓడిపోయాడు, అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ సమయంలో కోహ్లీ విజయ శాతం దాదాపు 59గా ఉంది. కెప్టెన్‌గా కోహ్లీ బ్యాటింగ్‌లో కూడా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. కోహ్లీ కెప్టెన్‌గా టెస్ట్ మ్యాచ్‌లలో దాదాపు 55 సగటుతో 5864 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 20 సెంచరీలు , 7 డబుల్ సెంచరీలు సాధించాడు. రూట్ 64 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ సమయంలో అతను కెప్టెన్‌గా 27 మ్యాచ్‌లు గెలిచాడు. అతను 26 మ్యాచ్‌లలో ఓడిపోయాడు. అయితే 11 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. రూట్ కెప్టెన్‌గా దాదాపు 43 శాతం విజయాలను సాధించాడు. కెప్టెన్‌గా రూట్ దాదాపు 47 సగటుతో 5295 పరుగులు చేశాడు. అతను 26 అర్ధ సెంచరీలు, 14 సెంచరీలు సాధించాడు. రూట్ కెప్టెన్‌గా బ్యాటింగ్‌లో కూడా కోహ్లీ కంటే వెనుకబడి ఉన్నాడు. మాజీ కెప్టెన్ జో రూట్ మాస్టర్ క్లాస్ మూడో రోజు హైలైట్, అతను అవుట్ అయ్యే ముందు అద్భుతమైన 150 పరుగులు చేశాడు. రూట్ ఇన్నింగ్స్ ఇంగ్లాండ్‌ను భారత స్కోరును దాటడానికి దోహదపడ్డాయి, అంతేకాకుండా అతను అనేక దీర్ఘకాల రికార్డులను కూడా బద్దలు కొట్టాడు. అతను 12,000 టెస్ట్ పరుగులు సాధించిన అత్యంత వేగవంతమైన ఇంగ్లీష్ బ్యాట్స్‌మన్ అయ్యాడు, టెస్ట్‌లలో అత్యధికంగా 150ం స్కోర్‌లకు అలిస్టర్ కుక్ రికార్డును కూడా అధిగమించాడు. ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరుగుతున్న %×చీణ జం జుచీ+% 4వ టెస్ట్ మ్యాచ్‌లో 3వ రోజు ఇంగ్లాండ్ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది., ఎందుకంటే భారతదేశం తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులకు ఆధిక్యంలో ఉండగా, ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ 544/7 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులతో అజేయంగా, లియామ్ డాసన్ 21 పరుగులతో అజేయంగా ఉన్నారు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు 186 పరుగుల ఆధిక్యంలో ఉంది. 2021 తర్వాత తొలిసారిగా, భారతదేశం ఒక టెస్ట్ ఇన్నింగ్స్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడానికి అనుమతించింది. భారత పేస్ విభాగం ప్రభావాన్ని చూపడంలో విఫలమైంది. జస్ప్రీత్ బుమ్రా ఒక్క వికెట్ మాత్రమే తీయగలిగాడు, అరంగేట్రం చేసిన అన్షుల్ ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు. మహమ్మద్ సిరాజ్ అలసిపోయినట్లు కనిపించి ఒక వికెట్‌తో తన వంతు పాత్ర పోషించాడు. రవీంద్ర జడేజా , వాషింగ్టన్ సుందర్ స్పిన్ ద్వయం చెరో రెండు వికెట్లు పడగొట్టింది.



# షార్ట్ బాల్స్ ఆడలేకపోతే టెన్నిస్, గోల్ఫ్ ఆడండి

## రిషభ్ పంత్ గాయంపై గవాస్కర్ ఫైర్!

కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌పై టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. షార్ట్ పిచ్ బాల్స్ ఆడటం చేతగాని వాళ్ల కోసం ఈ రూల్ తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈ రూల్‌కు బదులు ఇంజ్యూరీ రీప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్ ఆడే ప్రయత్నంలో బంతి అతని కుడి కాలి పాదానికి బలంగా తాకింది. దాంతో కాలి చివరి వేలికి ఫ్రాక్చర్ అయ్యింది. తీవ్ర గాయమైనా రిషభ్ పంత్ జట్టు కోసం బ్యాటింగ్ కొనసాగించి హాఫ్ సెంచరీ సాధించాడు. బై రన్నర్ రూల్‌ను ఐసీసీ ఎత్తేయడంతో కుంటుతూనే బ్యాటింగ్ చేశాడు. పంత్ బాధను చూసిన గవాస్కర్.. ఐసీసీ రూల్స్‌పై అసహనం వ్యక్తం చేశారు. రిషభ్ పంత్ తరహాలో స్పష్టమైన గాయం ఉందని తెలిసినప్పుడు లైక్ ఫర్ లైక్ సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించాలని లిటిల్ మాస్టర్ డిమాండ్ చేశారు. వికెట్ కీపర్‌కు వికెట్ కీపర్, ఆల్‌రౌండర్‌కు ఆల్‌రౌండర్, బౌలర్‌కు బౌలర్, బ్యాటర్‌కు బ్యాటర్‌ను అనుమతించేలా రూల్స్ తీసుకురావాలని కోరారు. ఈ క్రమంలోనే కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను తప్పుబట్టారు.'షార్ట్ పిచ్ బాల్స్ ఆడలేకపోతే క్రికెట్ ఆడొద్దు. ఏ టెన్నిసో, గోల్ఫో ఆడుకోవాలి. అక్కడ గాయపడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. షార్ట్ బాల్స్ ఆడలేక గాయపడే వారికి కంకషన్ సబ్‌స్టిట్యూట్ కింద మరో ఆటగాడిని రిప్లేస్ చేయడం సరికాదు. రిషభ్ పంత్‌లా స్పష్టమైన శరీర గాయాలైనప్పుడు రీప్లేస్‌మెంట్ ఆటగాడిని అనుమతించాలి.'అని సోనీ స్పోర్ట్స్ షోలో గవాస్కర్ అన్నారు. ఇప్పటికే ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. ఇంజ్యూరీ రిప్లేస్‌మెంట్‌కు అవకాశం ఇచ్చేలా రూల్స్ మార్చాలని ఐసీసీని కోరాడు. ఆస్ట్రేలియా దివంగత క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం నేపథ్యంలో ఐసీసీ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్ తీసుకొచ్చింది. తలకు గాయమైనప్పుడు ఫిజియోలు వచ్చి ఆటగాళ్లను చెక్ చేసేలా కండిషన్ పెట్టింది. కంకషన్ సబ్‌గా ఆడిన తొలి ఆటగాడిగా ఆస్ట్రేలియా క్రికెటర్ మార్నస్ లబుషేన్ నిలిచాడు. 2019లో యాషెస్ సిరీస్‌లో జోఫ్రా ఆర్చర్ వేసిన బంతి స్టీవ్ స్మిత్ తలకు తగిలింది. అతని స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా మార్నస్ లబుషేన్‌ను బ్యాటింగ్ చేశాడు. అయితే ఈ రూల్‌ను మిస్ యూస్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తలకు చిన్న గాయం అయినా కంకషన్ సబ్‌స్టిట్యూట్ తీసుకుంటున్నారు. లైక్ ఫర్ లైక్ రిప్లేస్‌మెంట్ ఆటగాళ్ల విషయంలో జట్లు తెలివిగా వ్యవహరిస్తున్నాయి. దాంతో ఈ రూల్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పవన్ సార్ నన్ను నమ్మారు

## నటి శృతిహాజన్ ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది శృతి హాసన్. అనతి కాలంలోనే భాషతో సంబంధం లేకుండా దాదాపు అందరు స్టార్ హీరోలతో జతకట్టింది. ప్రజంట్ తెలుగు, తమిళ, హిందీ, ఇంగ్లీష్ ఇండస్ట్రీల్రలో తనదైనా మార్క్ క్రియేట్ చేసుకుంటుంది. అయితే ఇండస్ట్రీ ఏదైనప్పటికి నటీ-మణుల తొలి సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోతే, వారిపై తక్షణమే విమర్శలు మొదలవుతాయి. 'ఐరన్ లెగ్' అనే అనుచితమైన లేబుల్ వేసి, సినిమా ఫలితం వారిపై మోపడం సాధారణమైంది. కానీ హీరోల విషయంలో మాత్రం దాని గురించి అంతగా పట్టించుకోరు. నటీ-మణుల పట్ల ఈ వివక్షత శ్రుతి హాసన్ కూడా కెరీర్ ప్రారంభంలోనే ఎదుర్కొందట.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి, తన బిగినింగ్ జర్నీ గురించి మాట్లాడుతూ.. గత ఫలితాల్ని పక్కనపెట్టి, నాపై నమ్మకంతో 'గబ్బర్ సింగ్'లో అవకాశం ఇచ్చిన పవన్ కళ్యాణ్ గారికి, హరీష్ శంకర్ గారికి కృతజ్ఞతలు. నన్ను వారు నమ్మి మంచి అవకాశం ఇచ్చారు. అదృష్టవంతురాలు లేదా దురదృష్టవంతురాలు అని పిలవడం నాకు ఇష్టం ఉండదు. నేను నా పనిని ప్రేమిస్తున్నాను. నటన పట్ల నా అభిరుచి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. బాక్సాఫీస్ వద్ద '3' మూవీ పెద్దగా ఆడకపోయినా, 'కొలవెరి డి' పాట మాత్రం ఘన విజయాన్ని సాధించింది. నేటి ఓటీటీ, పాన్ ఇండియా టెండ్‌లో ఆ సినిమా విడుదలై ఉంటే, అది పెద్ద హిట్ అయ్యేదని నమ్ముతున్నాను' అని అన్నారు. అలాగే శ్రుతి హాసన్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ప్రీతి అనే పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే ఇందులో భాగంగా ఈ మూవీ గురించి కూడా మాట్లాడుతూ.. 'ఒక మ్యూజిక్ వీడియో పనిలో ఉన్నప్పుడు, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కథ చెప్పగా, వెంటనే స్క్రిప్ట్ నచ్చి ఒప్పుకున్నాను. ఈ సినిమాలో సీనియర్ నటు-డు సత్యరాజ్ కుమార్తెగా నటిస్తున్నాను. ఇది నా కెరీర్‌లో చాలా ప్రత్యేకమైన పాత్ర' అని చెప్పారు.



# ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు



## ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 . మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఈమూవీ షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జక్కన్న ఇంట్లో ఎంఎం కీరవాణి మూవీ ఆడియో ఆల్బమ్ కంపోజింగ్ మొదలుపెట్టాడట. ప్రస్తుతం రాజమౌళి ఫామ్‌హౌస్‌లో ఎస్ఎస్ఎంబీ 29 ఆడియో ఆల్బమ్ పనులు కొనసాగుతున్నాయని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. అంతేకాదు మ్యూజిక్ ఆల్బమ్ మేకింగ్‌లో జక్కన్న కూడా భాగం కాబోతున్నాడని టాక్. మరోవైపు సుమారు 100 మంది స్టంట్‌మెన్లు భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో రిహార్సల్స్ సెషన్‌లో పాల్గొంటు-న్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ థ్రిల్లింగ్ సీక్వెన్స్‌ను టాంజానియాలో సాగే మేజర్ షెడ్యూల్‌లో షూట్ చేసేందుకు జక్కన్న టీ-ం రెడీగా ఉన్నట్టు- ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. మొత్తానికి జక్కన్న టీ-ం క్రేజీ అప్‌డేట్‌తో మహేశ్ బాబు ఫాలోవర్లు, అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. మహేశ్‌బాబు ఈ సినిమా కోసం ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ -టె-యిల్ లుక్‌లోకి మారిపోయి అందరిలో జోష్ నింపుతున్నాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్టు తెలుస్తోండగా.. జక్కన్న టీం నుంచి క్లారిటీ- రావాల్సి ఉంది.





# ట్యాక్సీవాలా బ్యూటీ.. నెవ్వర్ బిఫోర్ గ్లామర్ బ్లాస్ట్!

'ట్యాక్సీవాలా' మూవీతో టాలీవుడ్‌లో ఫస్ట్ హిట్ కొట్టిన ప్రియాంక జవాల్కర్ తాజాగా సోషల్ మీడియాలో నెవ్వర్ బిఫోర్ అనేలా దర్శనమిచ్చింది. ఈమధ్య సినిమాలకి దూరంగా ఉన్నా.. తన ఫోటోషూట్స్‌తో మాత్రం తరచూ హాట్ టాపిక్ అవుతూనే ఉంది. తాజాగా గోల్డెన్ టోన్ అవుట్‌ఫిట్‌లో ఆమె చేసిన స్టన్నింగ్ ఫోటోషూట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. క్యూట్ హార్ట్ షేప్ చేస్తూ, ఒదిగిన డ్రెస్సులో అందాలను బోల్డ్‌గా ప్రదర్శిస్తూ ఇచ్చిన స్టిల్స్ నెటిజన్లకు మతిపోయేలా చేస్తున్నాయి. మెటాలిక్ గోల్డ్ అవుట్‌ఫిట్‌లో ప్రియాంక తన స్టైలిష్ ఎటిట్యూడ్‌తో పాటు గ్లామ-ర్‌ను కూడా ఫుల్ స్కేల్‌లో ప్రెజెంట్ చేసింది. వయ్యారంగా వేర్వేరు పోజులతో తన గ్లామర్ యాంగిల్స్‌ను ఎలివేట్ చేసింది. ప్రియాంక ఎప్పుడూ మోడరేట్ లుక్స్‌తోనే మెస్మరైజ్ చేస్తుంటే.. ఈసారి మాత్రం ఆడియెన్స్‌కు ఊహించని షాక్ ఇచ్చింది. ఆమె ఫోటోలు చూసిన వారంతా "ఇదీ నెవ్వర్ బిఫోర్ గ్లామర్ బ్లాస్ట్!" అని కామెంట్స్ చేస్తున్నారు.

# కింగ్‌డమ్ సెన్సార్ పూర్తి

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కింగ్‌డమ్'. మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తోంది. సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్, టీ-జర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసాయి. వరుస పరాజయాల తర్వాత విజయ్ దేవరకొండ నుండి ఒక హిట్ సినిమా రాబోతుందని ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. ఈ నెల 31న వరల్డ్ వైడ్ గా థియేటర్స్ లో అడుగుపెడుతోంది కింగ్‌డమ్. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది కింగ్‌డమ్. రొటీన్ రెగ్యులర్ కథ కాకుండా ఒక డిఫ్రెంట్ కథతో వస్తున్న కింగ్‌డమ్ టీమ్ ను సినిమా వీక్షించిన సెన్సార్ సభ్యులు అభినందిచారు. ముఖ్యంగా హీరో విజయ్ దేవరకొండ నటన పట్ల సెన్సార్ సభ్యుల సూపర్బ్ రెస్పాన్స్ వచ్చిందట. అయితే సినిమాలో కాస్త వైలెన్స్ ఎక్కవగా ఉందని, అలాగే లిప్ లాక్స్ వంటివి ఉండడంతో సెన్సార్ టీమ్ నుండి యూఎ సర్టిఫికెట్ ను జారీ చేసారు. అలాగే కొన్ని డబుల్ మీనింగ్ డైలాగ్స్ ను మ్యూట్ చేశారట.




# ఖైదీ-2 తరవాత తలైవాతో మరో మూవీ

## లోకేశ్ కనగరాజ్ మరో ప్రాజెక్ట్‌కు సిద్ధం



తమిళ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం కూలీ. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో అగ్ర నటులైన నాగార్జున, ఆమిర్ ఖాన్, సత్యరాజ్, ఉపేంద్ర, షౌబిన్ షబీర్, శృతి హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుసగా ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గోన్న లోకేష్ తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్‌ల గురించి స్పందించాడు. కూలీ' చిత్రాన్ని చూసిన తర్వాత రజనీకాంత్ సార్ తనతో కలిసి మరో సినిమా చేయాలని కోరారని లోకేష్ కనగరాజ్ తెలిపారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్ట్ 'కూలీ 2' కాదని లోకేష్ స్పష్టం చేశారు. 'కూలీ సినిమాకు సరైన ప్రారంభం మరియు ముగింపు ఉన్నాయి కాబట్టి, అది 'కూలీ 2' అయ్యే అవకాశం లేదు' అని ఆయన పేర్కొన్నారు. దీనిబట్టి, రజనీకాంత్, లోకేష్ కాంబినేషన్‌లో రాబోయే తదుపరి చిత్రం పూర్తిగా కొత్త కథాంశంతో ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ ప్రాజెక్ట్ ఖైదీ 2 తర్వాత ఉంటుందని లోకేష్ వెల్లడించాడు.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
27 జూలై 2025


# తాసిల్దార్ కార్యాలయం ముందు ఆటో కార్మికుల ధర్నా

## మరికల్ తాసిల్దార్ కు వినతి.




**నేటి సాక్షి,నారాయణపేట, జులై 26, ( ఇమామ్ సాబ్) :** తెలంగాణ భగత్ సింగ్ ఆటో కార్మిక సంగం ఆధ్వర్యం లో ధర్న కార్యక్రమాన్ని మరికల్ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు శనివారం చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పి. వెంకటేష్ మాట్లాడుతూ అటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అని ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని ఆయన కోరారు మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అని రోజంతా శ్రమించిన బతుకు బండి లాగడం ద్వారా ఇబ్బందికరమైన జీవితం గడుస్తుంది కావున రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని ఆటో కార్మికులకు రూ, 12000 వేల రూపాయలు ఎన్నికల ముందు ఇస్తామన్న హామీ వెంటనే అమలుచేయాలి ఆయన కోరారు. ఆటో కార్మికుడు రోడ్డు పై ప్రయాణిస్తున్నప్పుడు మూర్తి చేదితే రూ, 1000000 రూపాయలు వెంటనే అందచేయాలి. అంగవైకల్యం ప్రభుత్వం ద్వారా రూ,500000 రూపాయలు అందచేయలి అని ఆయన కోరారు.ఇట్టి కార్మికులకు పీఎఫ్ ఈస్ఐ ,అయిడెంట్ కార్డు అందచేయని అని ఆయన కోరారు. అనంతరం మరికల్ తాసిల్దార్ రామకోటికి ఆటో కార్మికుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆటో కార్మికులు గుడిసె కురుమన్న, వడ్ల సంతోష్, కుమార్, వి. కిషోర్ నాయక్, బి. కురుమన్న, కే. రాజారెడ్డి, అంజి, శ్రీకాంత్, కే. కృష్ణయ్య బి. ఆంజనేయులు, నర్సింలు గౌడ్, ఎల్. మహేందర్, టి చెన్నప్ప టి శ్రీను, కాజా, మహేందర్, బ్రహ్మానందరెడ్డి, శ్రీను, రాములు గౌడ్, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ ఆర్టీసీ బస్టాండ్ లో బి ఆర్ ఎస్ వరి నాట్లతో నిరసన

- రూ, ఒక్క కోటి 75 లక్షలు నిధులు మంజూరు చేసిన శిలాఫలకానికే పరిమితం
- బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 26, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లా లోని మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పడిన గుంతలలో శనివారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరి నాట్లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో గుంతలు ఏర్పడి వచ్చే బస్సులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మరికల్ ఆర్టీసీ బస్టాండ్కు మరమ్మత్తుల కోసం మాజీ ఎమ్మెల్యే ఎస్సార్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు రూ, ఒక్క కోటి 75 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేటి వరకు మరికల్ ఆర్టీసీ బస్టాండు ఆయన ఆరోపించారు. గుంతల మయమై బస్సులు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్న గుంతలలో మన్ను వేసిన దాఖలాలు లేవు అన్నారు. కొన్ని బస్సులు మాత్రం బస్టాండ్ లోకి రాక బయట నుండి వెళ్ళిపోతున్నాయని ఆయన ఆరోపించారు. పల్లె గ్రామాల నుండి మరికల్ బస్టాండుకు వచ్చే ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆరోపించారు. గుంతలలో వర్షం నీరు నిలబడి బస్సులకు ఇబ్బంది గురవుతుందన్నారు. మరికల్ ఆర్టీసీ బస్టాండ్ వచ్చిన నిధుల ద్వారా వెంటనే బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు విర బసంత్ కుమార్, రవికుమార్, కృష్ణారెడ్డి, జగదీష్, హచ్ శ్రీనివాసులు, నాయకులు కె.కృష్ణయ్య, మతిన్ సెట్, గాజుల కమల్, తీలేరు అశోక్ కుమార్, బాలకృష్ణ, ఏలిగండ్ల హుస్సేన్, నర్సింలు, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధి రికార్డు లను బద్దలు కొట్టిన మోడీ

## బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** భారత ప్రధాని మంత్రి గా అత్యధిక రోజులు పనిచేసిన రెండవ వ్యక్తి గా నరేంద్రమోడీ ఘనత సాధించారని బిజెపి జిల్లా కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి అన్నారు శనివారం ఆయన మండల కేంద్రము లో మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 4077 రోజులు ప్రధాని మంత్రి గా పనిచేసిన వ్యక్తిగా మొదటి స్థానంలో నిలిచి రికార్డు కెక్కగా 4078 రోజులు రికార్డును రెండో స్థానంలో సొంతం చేసుకున్నారని తెలిపారు 1966 జనవరి 24నుంచి 1977 మార్చి 24 వరకు ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా పదవి చేపట్టారని వివరించారు మోడీ 2014 నుంచి ఇప్పటి వరకు ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నారని తెలిపారు అదేవిధంగా గుజరాత్ ముఖ్యమంత్రిగా 2002,2007,2012 మూడు సార్లు ముఖ్యమంత్రిగా మోడీ పనిచేసి ప్రజలు మన్ననలు పొందారని భారత దేశం లో ఆదర్శ ముఖ్యమంత్రిగా మోడీ నిలిచి పోయారని చెప్పారు అదేవిధంగా లోకసభ ఎన్నికలు 2014 2019ు2024 సంవత్సరాల్లో ప్రధాన మంత్రిగా పని చేస్తున్నారన్నారు గుజరాత్ రాష్ట్రంలోనూ, కేంద్రం లోను నరేంద్రమోడీ ప్రజాస్వామ్యంగా ఎన్నికైన నేతగా సుమారు 24 సంవత్సరాలు పాలన కొనసాగడం చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

**నేటి సాక్షి,నారాయణపేట, జులై 26, ( ఇమామ్ సాబ్ ) :** తెలంగాణలో మరో మూడు,నుంచి నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు,,,ప్రజలు తస్మాత్ జాగ్రత్త! నిరంతరాయంగా ప్రతి రోజు వర్షాలు కురుస్తున్న సందర్భంగా నారాయణపేట నియోజకవర్గ పరిధిలో ఉ ఒడే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని లి నారాయణపేట ఎమ్మెల్యే గౌరవ శ్రీ చిట్టెంఫర్నిక రెడ్డి గారు.ఒక ప్రకటన విడుదల చేసారు, విద్యుత్ తీగలను, కరెంటు స్తంభాలను,ట్రాన్స్ ఫార్మర్లను ప్రజలు తాకవద్దు, రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్,డ్రైనేజీ లను గమనించండి, ఉదృతంగా ప్రవహించే చెరువులు,వాగుల వద్దకు వెళ్ళవద్దు కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలు,ఇండ్లలో ఉ ఒడవద్దు, వర్షం పడేటప్పుడు చెట్ల కింద నిలబడడం, కూర్చోవడం చేయవద్దు. చిన్నపిల్లలనులి ఆరుబయట ఆడుకోవడానికి పంపించవద్దు, ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే లిపోలీస్ లకు మరియు సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని నారాయణపేట్ ఎమ్మెల్యే శ్రీ గా" పర్ణిక రెడ్డి గారు సూచించారు. దయచేసి ప్రజలు అందరూ కూడ ఇట్టి సూచనలు,సలహాలు పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# భా రా స విస్తృతస్థాయి సమావేశం

## బుగ్గారం మండలం వెలుగొండ గ్రామంలో



**నేటి సాక్షి,బుగ్గారం ప్రతినిధి. నక్క శంకర్ :** బుగ్గారం మండలం వెలుగొండ గ్రామంలో శనివారం నాడు బిఆర్ఎస్ కార్యకర్తల, నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మండల అధ్యక్షుడు గాలి పెల్లి మహేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాదం సత్తయ్య బిఆర్ఎస్ జండా ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే సంస్థ గత ఎన్నికల్లో గెలుపు దిశగా పనిచేయాలని కార్యకర్తలకు ,నాయకులకు టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను ఎండగట్టాలని అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీర్నేని మల్లేశం,మూలశ్రీనివాస్ గౌడ్, దశరథి పూర్ణచందర్, కట్ట రాజేందర్, కోలరాజు లింగారెడ్డి, లచ్చయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతు విభాగం కార్యదర్శిగా గురుస్వామి రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం వైఎస్సార్ సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అనుబంధ విభాగాలకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది అందులో భాగంగా మండలంలోని చుట్టు గుంట రామాపురం గ్రామానికి చెందిన బాలిరెడ్డిగారి గురుస్వామి రెడ్డిని ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతు విభాగం కార్యదర్శి గా నియమించింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అదేవిధంగా మా రాజకీయ గురువు యద్దుల చంద్రశేఖర్ రెడ్డి లు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగం కార్యదర్శి గా నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు జన్మ జన్మల రుణపడి ఉంటాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను వారి అభ్యున్నతికి కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రైతులకు సక్రమంగా అమలు అయ్యే విధంగా వారికి న్యాయం జరిగేలా అన్నివిధాలా అందుబాటులో ఉ ఒటూ శక్తివంచన లేకుండా పని చేస్తానని చెప్పారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని నా వంతు శక్తి వంచన లేకుండా కష్టపడి చంద్రగిరి ఎమ్మెల్యే గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని విజయం సాధించేందుకు జిల్లా రైతులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానన్నారు

# పాఠశాల సముదాయ సమవేశం ప్రారంభం



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో శనివారం ప్రాథమిక పాఠశాల మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ప్రారంభమైనవి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో టైంటేబుల్ లో లైబ్రరీ పిరియడ్ ను కేటాయించాలని,ప్రతి విద్యార్థి లైబ్రరీలో ని పుస్తకాలపై అవగాహన కలిగిఉండాలని తెలిపారు. FLN బేస్లైన్ పరీక్ష ఫలితాలపై ప్రతి పాఠశాలలో జరిగిన విద్యార్థుల ప్రగతిపై చర్చించారు. విద్య ప్రవేశ్ లో భాగంగా 1వ తరగతిలోని విద్యార్థుల పాఠశాల వారి సామర్థ్యాలను గూర్చి చర్చించినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ కృష్ణ మోహన్ రావు,రిసోర్స్ పర్సన్ అందే శివప్రసాద్, గంగుల రణధీర్,అంకం దామోదర్, సి. ఆర్. పిలు పి. గంగాధర్,జ్యోతి,సత్యనారాయణ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**నేటిసాక్షి(కె గంగాధర్) పెగడపల్లి :** పెగడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా కలెక్టర్ సత్య ప్రసాద్ తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండేలా వారికి సూచించాలని డాక్టర్ల బృందాన్ని సూచించారు అదేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అనంతరం కలెక్టర్ ఆరోగ్య కేంద్రానికి సంబంధించినటువంటి ల్యాబ్లు మరియు వార్డులను సందర్శించారు అక్కడ ఉన్న పేషెంట్లను వారి యొక్క ట్రీట్మెంట్ కు సంబంధించి నటువంటి బాగోగులను అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు అందజేయాలని దిషా నిర్దేశం చేశారు కలెక్టర్ గారి వెంట జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ పీహెచ్సీ డాక్టర్ సురేష్ మరియు లాబరేటరీ సిబ్బంది, ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్.ఐ.ఎస్ పూర్తి చేసిన వ్యాయామఉపాధ్యాయుడు



**నేటి సాక్షి- మేడిపెల్లి దుమాల అనీల్ జులై 26 :** జగిత్యాల జిల్లా భీమారం ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పోరుమల్ల కి చెందిన పెసరి తిరుమలేశ్, ఆసియాలోనే అతి పెద్ద స్పోర్ట్స్ ఇన్స్టిట్యూట్ స్పోర్ట్స్ మక్కా ఆఫ్ ఇండియాబి గా పిలిచే పాటియాలా (పంజాబ్) లోని నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ NSNIS లో హ్యాండ్ బాల్ విభాగంలో NIS కోర్సు పూర్తి చేశాడు. ఈ సందర్భంగా తిరుమలేశ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్, ఉ పాధ్యాయులు,సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహేబా, ఎండి అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్తేరు రాణీ, నవ్య, గ్రామ పెద్దలు పలువురు అభినందించారు ...

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
ఆదివారం
27 జూలై 2025

# పదేళ్ల రేషన్ కార్డుల కల ను సాకారం చేసింది కాంగ్రెస్

## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 26 :** పదేళ్ల రేషన్ కార్డుల కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధు-సూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో భూత్పూర్ మండల & మున్సిపాలిటీ చెందిన రేషన్ కార్డ్ లబ్దిదారులకు రేషన్ కార్డులను శనివారం ఎమ్మెల్యే మధు-సూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు. అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్ ల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. త్వరలో రైతులకు బోనస్ వేస్తామన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపించామన్నారు. ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా విరామం లేకుండా పనిచేస్తుంటే, అధికార దాహంతో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కేటీఆర్ చెల్లని రూపాయి అని ఈ సందర్భంగా కేటీఆర్ తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. పాలమూరు అంటేనే కేసీఆర్‌కు చిన్నచూపని, అందుకే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు తర్వాత ప్రారంభమైన కాళేశ్వరాన్ని పూర్తి చేశారని, కెసిఆర్ అవినీతి కారణంగా లక్ష కోట్లు పోసి కట్టిన కాళేశ్వరం మూడేండ్లకే కూలేశ్వరం కూలిపోయిందన్నారు. కానీ కాంగ్రెస్‌హయాంలో కట్టిన శ్రీశైలం, నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదన్నారు. గత ప్రభుత్వం పదేండ్లు పడావు పెట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్‌ప్యాకేజీ కోసం నిధులిస్తామని, ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారని, ఇది మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి గారికి... పాలమూరు జిల్లా పై ఉన్న శ్రద్ధ అని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మరికల్ లో రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావుకు ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 26, ( ఇమామ్ సాబ్ ) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్ర రావు తొలిసారిగా నారాయణ పేట జిల్లా కేంద్రానికి వెళుతుండగా మరికల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మలకు పేట జిల్లా బిజెపి పార్టీ నాయకులు కే. నర్సం గౌడ్, మరికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ , గొల్ల రాజేష్, కూసురు రవి, టైలర్ నరసింహులు, గొంగడిని,గొర్రె పిల్ల ను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి భాస్కర్ రెడ్డి, రమేష్, వై డి గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, శెట్టి మహేష్, నారాయణ స్వామి, నిఖిల్, గుండె నరేష్, సీమ శివకుమార్, సురేందర్ గౌడ్, వడ్డే శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిశీలించాలని కోరిన కలెక్టర్



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :**పెగడపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా ఆగస్టు 15లోగా భూభారతికి సదస్సులో వచ్చినటువంటి ప్రతి ఒక్క రైతు దరఖాస్తు ని క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని చెప్పారు అదేవిధంగా మీసేవ కేంద్రాలలో సర్టిఫికెట్లు పెండింగ్లో ఉండకుండా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవో ఆర్డిఓ మధుసూదన్, తహసిల్దార్ రవీందర్, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఆర్ఐ శ్రీనివాస్, సొసైటీ సీఈవో గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నేటి సాక్షి,వేమనపల్లి :** చామనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నూకల పర్వతాలు ఇటీవలే అనారోగ్యానికి గురికావడంతో ఇట్టి విషయం తెలుసుకున్న బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోళి వేణుమాధవ్ రావు కలిసి చామనపల్లి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మనో ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెల్ల మొండి,నాయకులు శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ చేస్తున్న వదంతులు నమ్మవద్దు

- **యూరియా కొరత అంటూ వందతులపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి.**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలల్లో పెరుగుతున్న సానుకూలతను జీర్ణించుకోలేని ప్రతిపక్షంలోని కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని, రైతులు, ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దని, యూరియా సరిపడా యూరియా అందిస్తుంది. రైతులకు కావలసినంతా కొరత లేకుండా ఎప్పటి కప్పుడు కేంద్రం తో సంప్రదిస్తూ, కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రజా ప్రభుత్వం చూస్తుందని పాండురంగా రెడ్డి వెల్లడించారు కొందరు యూరియా లేదని,రైతులు ఇబ్బంది పడుతున్నారని గంటల కొద్దీ లైన్లలలో నిలబడుతున్నారని ప్రచార మాధ్యమాలలో, సోషల్ మిడియా లో విష ప్రచారం చెప్పడం పట్ల మీడియా ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలకు తెలిసింది గోరంతా తెలియంది కొండంతలా వ్యవహారిస్తూ,అటు ప్రజలను, ఇటు రైతుల ను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో ఎప్పటి కప్పుడు చర్చిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేలా చూసుకోవాలని ఎప్పటి కప్పుడూ మాట్లాడుతున్నారని తెలిపారు. ఇలాంటి వదంతులు రైతులు నమ్మవద్దని కోరారు. రైతులకు తగినంత యూరియా ఉ ఒదన్నారు..రైతులు పట్టా పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి తగినంత యూరియాను తెచ్చుకోవాలని పాండురంగా రెడ్డి అన్నారు కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

# రద్దు చేసిన నిధుల పైన సమాధానం చెప్పాలి

- **బీఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన నిధులు కాంగ్రెస్ ప్రభుత్వంలో రద్దు**
- **నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జూలై 26 :** బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చినటువంటి నిధులను,కాంగ్రెస్ ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్యే నిధులు రద్దు చేసిన నిధుల పైన ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాలంటూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో నేను శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి తండాకు బీడీ రోడ్డు కల్పించాలని ఉద్దేశంతో ప్రత్యేక జీవోల ద్వారా ఎస్టీ ఎస్ డి ఎఫ్ జీవో నెంబర్242,260 ద్వారా 53 కోట్ల నిధులతో 37 రోడ్లను సుమారు 74 తండాలను కలుపుతూ మంజూరు చేశానంటూ. నేడు గెలిచిన ఎమ్మెల్యే వాటిని రద్దుచేసి నియోజకవర్గ గిరిజన ప్రజల పైన కక్ష తీర్చుకుంటున్నాడు. గత 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్యే తెచ్చిన నిధుల కన్నా రద్దు చేసిన నిధులే ఎక్కువ అంటూ, గిరిజన తండాలకు శాశ్వత రవాణా సౌకర్యం కల్పించుటకు, తండాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నేను నిధులు తీసుకువస్తే కుట్రపూరితంగా రోడ్డును రద్దు చేయడంతో పాటు కేవలం తన ఏజెన్సీ వాళ్ళు మాత్రమే పనులు చేయాలని మిగతావారు ఎవరు పనులు చేయకూడదు అని కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే. టెండర్లు పూర్తి చేసుకుని పురోగతిలో ఉన్న పనులను కూడా రద్దు చేయాలని అధికారుల పైన ఒత్తిడి చేస్తూ రాతపూర్వకంగా లెటర్లు పంపిస్తున్న నర్సంపేట ఎమ్మెల్యే, నిబంధనకు విరుద్ధంగా తన సొంత ఏజెన్సీ పేరుమీద కాంట్రాక్ట్ రోడ్డును మార్చుకొని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అధికారులను బెదిరిస్తూ హిస్టారీతిగా రోడ్ల నిర్మాణాలు చేస్తున్నారంటూ. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏం సమాధానం చెప్తావ్ అంటూ పత్రికా సమావేశంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అఖండించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ఉప్పల్ జూలై 27 :**విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ కన్వెన్షన్ చక్రిపురం లో జరిగిన ఈసీఐఎల్ నారాయణ జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎంబీబీఎస్ చదివే విద్యార్థులకు ఫీజు మొత్తం తానే చెల్లిస్తాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంఛార్జి శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ వేణు కుమార్ రెడ్డి డీన్ పవన్ కుమార్ . స్థానిక నాయకులు నేమూరీ మహేష్ గౌడ్, బైరీ నవీన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
27 జూలై 2025


# కార్గిల్ విజయ దినోత్సవం- వీర సైనికులకు నివాళి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి, మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్థాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో తరిమికొట్టినా 1999 జూలై 26న "ఆపరేషన్ విజయ్" విజయవంతంగా పూర్తి చేసిన భారత సైనికులకు వందనాలు తెలుపుతూ,కార్గిల్ యుద్ధంలో ప్రాణాలను అర్పించిన 527 మంది వీర సైనికులకు నివాళి అర్పించి వారి ధైర్యం, సాహసం, త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని, వారి త్యాగాలకు యావత్ భారతదేశం పాదాభి వందనాలు చేస్తుందని మాట్లాడడం జరిగింది. ఈ రోజు బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో "కార్గిల్ విజయ్ దీవస్" సందర్భంగా అమరులైన వీర జవాన్లకు కొవ్వతులతో నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధవేని మహేష్, ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, తాజా మాజీ కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు, గిన్నెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులు ఉరుమాండ్ల బ్రమ్మం, కముటం ఉదయ్, ఆది పల్లి మహేష్ గౌడ్,తోట రాజేశం, ముల్క ఆంజనేయులు, కిషన్ మోర్చా అధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శులు మ్యకల గణేష్, చేట్టిపల్లి ఓం ప్రకాష్, బీజేవైఎం నాయకులు అందుర్తి రమేష్, పంబాల అజయ్, సంకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆకస్మిత తనిఖీలు

- **న్యాయమైన విద్య ఆరోగ్యం అందించాలి అధికారులకు సూచన**



**నేటి సాక్షి కొమరం. భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 26 :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన, రుచికరమైన ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల పెట్రోల్ పంపు ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించి పాఠశాల పరిసరాలు, త్రాగునీటి కుళాయిలు, తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ఇప్పటి నుండే 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని ఎల్లా గౌడ్ తోటలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి జ్వర పీడితులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆసుపత్రి పర్యవేక్షకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అవుట్ పేషంట్ సేవలు, ఆసుపత్రిలోని అన్ని వార్డులను పరిశీలించారు. వివిధ చికిత్సల కొరకు వచ్చేవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన ఔషధ నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల మన ఆగ్రోస్ ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి స్ప్రే మందులను పరిశీలించి వాటి ధరల వివరాలు, స్టాకు రిజిస్టరు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ప్రస్తుతం వరి నాట్లు కొనసాగుతున్నందున రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. స్టాకు నిల్వలు, ధరల పట్టికను షాపు ముందు కచ్చితంగా ప్రదర్శించాలని తెలిపారు. జిల్లాలో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే – ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించి ఇండ్ల ఆవరణలో గల పాత సామాన్లు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రస్తుతం చర్యలు చేపట్టాలని, వ్యాధుల వ్యాప్తి నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, వ్యవసాయదారులు, ప్రజలు వాగుల వద్దకు వెళ్లకూడదని, అత్యవసరమైతేనే బయటకు రావాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలను తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ నుండి దహేగాంకు బస్సు నడపాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ డిమాండ్**



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 26 :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్)(సిపిఎం) దహేగం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ పెద్ద పులుల సంరక్షణ కోసం కుమురం భీం కన్జర్వేషన్ రిజర్వ్ పేరుతో తీసుకొచ్చిన జీవో నెంబర్ 49 ని ప్రజా పోరాటాలకు తలవంచిన రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలిక నిలుపుదల చేసిందని,దానిని పూర్తిగా రద్దు చేయాలని, అదేవిధంగా మూడు భూములకు అక్క పత్రాలు కావాలని ఆదివాసీలు ఇతర పేదలు అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారని, అటవీ హక్కుల చట్టం ప్రకారం అక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో49 రద్దయ్యేంతవరకు, హక్కు పత్రాలు వచ్చేవరకు ప్రజా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాగజ్ నగర్ నుండి దహేగాం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, దీనికోసం స్థానిక బీజేపీ ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గెలిచే ముందు సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి, గెలిచిన తర్వాత ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని రోడ్డు సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, డివిజన్ కేంద్రానికి కేవలం 35 కిలోమీటర్ల దూరం ఉన్న మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యము, మౌలిక సౌకర్యాలు లేకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీలు ఇంకా ఎక్కువ ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు. కాగజ్ నగర్ నుండి బస్సు సౌకర్యం లేకపోయేసరికి ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున దహేగం మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు ,సెప్టెంబర్ మాసాలలో స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించి పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్ కుమార్, పార్టీ మండల కార్యదర్శి నేర్పల్లి అశోక్, మండల కమిటీ సభ్యులు దిగిడ బక్కన్న, శ్యగాం కమల, పోతరాజుల తార, బుర్రి నరసింహులు, పున్నపురెడ్డి రాకేష్, దూల లక్ష్మి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపెల్లి మండల కేంద్రంలోని స్థానిక రెడ్డి గార్డెన్స్‌లో శనివారం నాడు నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు జిల్లా కలెక్టర్ గారితో కలిసి పాల్గొని పెగడపెల్లి మండలానికి మంజూరు అయిన 1079 కొత్త తెల్ల రేషన్ కార్డులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం 62 లక్షల రూపాయలు విలువ గల 62 కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిర్వహించాలని,అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పని లేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రాని వారు మీసేవాలో కానీ.. లేదంటే ప్రజాపాలనలో మరో సారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత.. కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణ

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై శ్రీనివాస్**



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న బారీ వర్షాలకు రుద్రంగి మండల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎస్సై శ్రీనివాస్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ... అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రాంతంలో ఉండకూడదని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ఏదైనా సంఘటన జరిగితే 100 నంబర్ గానీ పోలీస్ స్టేషన్ 87126 56422 నంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్సై శ్రీనివాస్ మండల ప్రజలకు తెలిపారు.

# రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలి

**పిఎసిఎస్ లను తనిఖీ చేసిన ఏఓ వాణి ,ఎస్ఐ నాగరాజు**



**నేటి సాక్షి పాలేరు, జూలై 26 :** కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, పెరిక సింగారం (కల్లూరు గూడెం) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను శనివారం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి , కూసుమంచి మండలం సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో యూరియా నిల్వలను ఉంచాలని, రైతుల అవసరాలకు అనుగుణంగా ఉదయం 8 గంటల నుండి ఎరువులను పంపిణీ చేయాలని సూచించారు . ఎరువుల విక్రయాన్ని పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని, రైతు వారీగా యూరియా విక్రయాలను నమోదు చేయాలని , రైతులకు కనపడే విధంగా ఎరువుల నిల్వల వివరాలను తెలుపుతూ స్టాక్ బోర్డును ప్రతిరోజూ ప్రదర్శించాలని తెలియజేశారు. ఎరువుల పంపిణీ విషయంలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీకృష్ణ, నవీన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల కష్టాలు

**నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లావణ్య జగన్**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లో.. విలేకరులకు అందజేసిన ప్రకటనలో... బిఆర్ఎస్ పార్టీ మహిళ ఉప అధ్యక్షురాలు లావణ్య జగన్ మాట్లాడుతూ.... రంగారెడ్డి జిల్లా &వికారాబాద్ జిల్లా లో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు తమ పంట పొలాల్లో పెట్టిన పంటలకు యూరియా ప్రభుత్వం సరైన స్థాయిలో అందించకపోవడంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చంటి బిడ్డలతో రోడ్లపై లైన్లో నిలబడి తమ పోలాలకు ఎరువులు తీసుకుపోతున్నారు.ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది ఇంత కష్టపడి లైన్లో నిలబడినప్పటికీ ఒకటి రెండు బ్యాగుల కంటే ఎక్కువ దొరకడం లేదని రైతులు వాపోయారు.

# సర్పంచ్ బరిలో గణపురం మహేందర్ ముదిరాజ్

**మహేశ్వరం మండల్ బీజేవైఎం ఉప అధ్యక్షులు గణపురం మహేందర్ ముదిరాజ్,**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో నువ్వా నేనా అన్నట్టుగా.. సర్పంచ్ మరియు ఎంపీటీసీ పోటీలకు నేను సైతం సిద్ధంగా ఉన్నాను అని బీజేవైఎం మహేశ్వరం మండల్ ఉప అధ్యక్షులు పెద్దపులి నాగారం గ్రామ మాజీ వార్డ్ సభ్యులు.. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలలో తిరుగుతూ.. ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న నేత గణపురం మహేందర్ రిజర్వేషన్ ఖరారైన వెంటనే సర్పంచ్ కీ పోటీ చేస్తానని తెలియజేయడం జరిగింది

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..

12 ఆదివారం 27 జూలై 2025


# మహాధర్నాకు తరలిరావాలని పిలుపు

- కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ జరిగే మహాధర్నాకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు

**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 26 :** జీవో నం.49(కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాను టైగర్ కంజర్వేషన్ రిజర్వ్గా ప్రకటించడం) రద్దుకై ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ తదితరులు ఇచ్చిన మహాధర్నా పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలుపుతుందని సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.(సోమవారం) ఉదయం 10 గంటలకు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాలో తనతో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులందరూ పాల్గొంటారని తెలిపారు.కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ మరియు సిర్పూర్ నియోజక వర్గాల నుండి ప్రజలు పార్టీలకు అతీతంగా ఈ మహాధర్నాకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కేవలం ఆదివాసులకే కాకుండా గిరిజనేతరులకు కూడా ఈ టైగర్ కంజర్వేషన్ రిజర్వు వలన పెను ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, అందుచేత జీవో నం.49ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసే వరకు పోరాటాన్ని విరమించేది లేదని తెలియజేశారు.మన భవిష్యత్, మన పిల్లల భవిష్యత్ తో ముడిపడి ఉన్న ఈ సమస్యపై కలెక్టరేట్ ముందు జరిగే మహాధర్నాకు ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# గుడిని గుడి స్థలాన్ని కబ్జా చేశారు

## ఆలయ దాత వడ్డే సత్యనారాయణ



**నేటి సాక్షి ప్రతినిధి చేవెళ్ల (చిక్కిరి శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామం ఎల్లమ్మ గుడి పల్లి భూమి అయినా దేవాలయ భూమితో పాటు గుడిని కూడా కబ్జా చేసి గుడికి తాళం వేశారని గుడిని నిర్మించిన దాత చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన వడ్డే సత్యనారాయణ కంటతడి పెట్టారు. తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 118,119 లలో తమకు మొత్తం 10 ఎకరాల 30 గుంటల పట్టభూమి ఉండేదని ఇట్టి భూమిలో సత్యనారాయణ తండ్రి వడ్డే వెంకటయ్య 35సంవత్సరాలక్రితమే ఎల్లమ్మతల్లి దేవాలయాన్ని నిర్మించారు. గుడికి వచ్చే భక్తుల సౌకర్యర్థం స్వంత డబ్బులతో బోరు కూడా వేయించారు. అమ్మవారి గుడి తంగడపల్లి ఎక్స్ రోడ్డు ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో సమీప గ్రామాల ,భక్తులు ప్రజలు ప్రతి సంవత్సరం బోనాలు, మొక్కులు చెల్లించుకునేవారు. ప్రజల నుండి అమ్మవారు నిత్యం పూజలు అందుకుంటున్నది. ఇదిలా ఉండగా కొన్నేళ్ల క్రితం వడ్డే వెంకటయ్య 10ఎకరాల 28 గుంటల భూమిని విక్రయించాడు. అమ్మవారి గుడి ఉన్న 2గుంటల స్థలాన్ని మాత్రం అమ్మలేదు. వడ్డే వెంకటయ్య కుటుంబం ప్రతి సంవత్సరం 35 ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీగా ఎక్కడ ఉన్న తంగడపల్లి కి వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. అలాగే ప్రతి ఏడాది బోనాల పండుగను పురస్కరించుకొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించేవారు. తంగడపల్లి, దుద్దాగు , తలరాం, హుషన్పూర్, కొత్తపల్లి, గ్రామాల ప్రజలు నిత్యం కొలిచేవారని, నిత్యం ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు పూజలు నిర్వహించే అమ్మవారి గుడికి సంకెళ్లు వేయటం దుర్మార్గమని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ భూమిని కొన్న నగరానికి చెందిన డాక్టర్ అనిల్ అనే వ్యక్తి, వడ్డే వెంకటయ్య దేవాలయం కోసం వదిలిన రెండు గుంటల భూమిని కూడా అనిల్ కబ్జ చేశారని సత్యనారాయణ ఆరోపించారు. ఎప్పటి లాగే ఈ సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించడానికి సొంత గ్రామమైన తంగడపల్లికి వచ్చిన సత్యనారాయణ కుటుంబం గుడి దగ్గరికి వెళ్లడంతో అమ్మవారి గుడి చుట్టూ ఫ్రీ కాస్ట్ వేసి ఉండటంతో సత్యనారాయణ గుళ్లోకి వెళ్లి అంత పరిశీలించారు. విషయం తెలుసుకున్న డా.అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఎవరైనా గుళ్లోకి వెళ్లాలంటే తన అనుమతి తీసుకోవాలని ఖరాఖండిగా తేల్చి చెప్పారని సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం గుడిలో తన తండ్రి వడ్డే వెంకటయ్య వేసిన చేతిబోరును తీసివేసిఅందులో బోరు మోటర్ దించి అనిల్ తన పొలానికి వాడుకుంటున్నారని తెలిపారు. అనిల్ కుమార్ చేసిన ఫిర్యాదుతో చేవెళ్ల పోలీసులు గుడి దగ్గరికి వెళ్లొద్దని సమస్య సద్దుమనిగే వరకు మీరు పూజలు నిర్వహించవద్దని, బోనాలు చేయకూడదని గుడి నిర్మాణదారుడైన సత్యనారాయణను పోలీసులు హెచ్చరించారని వాపోయాడు. 35 ఏళ్లుగా అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు ప్రజలు, భక్తులు పూజలు నిర్వహించడానికి ఎవరితోనో అనుమతులు తీసుకోవడం ఏంటని తంగడపల్లి, సుద్దాగు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్యనారాయణ కుటుంబం గతంలో అమ్మవారి గుడి కోసం వదిలిన రెండు గుంటల భూమిని కూడా కబ్జా చేయడం ఏంటని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గుడి ముందు రోడ్డుపై నిలబడితే కూడా పోలీసులచేత గెంటివేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చెయ్యాలని వేడుకున్నారు పట్టా భూమి అయినా దేవాలయ భూమితో పాటు గుడిని కూడా కబ్జా చేసి గుడికి తాళం వేశారని గుడిని నిర్మించిన దాత చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామానికి చెందిన వడ్డే సత్యనారాయణ కంటతడి పెట్టారు. తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 118,119 లలో తమకు మొత్తం 10 ఎకరాల 30 గుంటల పట్టభూమి ఉండేదని ఇట్టి భూమిలో సత్యనారాయణ తండ్రి వడ్డే వెంకటయ్య

35సంవత్సరాలక్రితమే ఎల్లమ్మతల్లి దేవాలయాన్ని నిర్మించారు. గుడికి వచ్చే భక్తుల సౌకర్యర్థం స్వంత డబ్బులతో బోరు కూడా వేయించారు. అమ్మవారి గుడి తంగడపల్లి ఎక్స్ రోడ్డు ప్రధాన రహదారికి ఆనుకుని ఉండటంతో సమీప గ్రామాల ,భక్తులు ప్రజలు ప్రతి సంవత్సరం బోనాలు, మొక్కులు చెల్లించుకునేవారు. ప్రజల నుండి అమ్మవారు నిత్యం పూజలు అందుకుంటున్నది. ఇదిలా ఉండగా కొన్నేళ్ల క్రితం వడ్డే వెంకటయ్య 10ఎకరాల 28 గుంటల భూమిని విక్రయించాడు. అమ్మవారి గుడి ఉన్న 2గుంటల స్థలాన్ని మాత్రం అమ్మలేదు. వడ్డే వెంకటయ్య కుటుంబం ప్రతి సంవత్సరం 35 ఏళ్లుగా వస్తున్న ఆనవాయితీగా ఎక్కడ ఉన్న తంగడపల్లి కి వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహిస్తారు. అలాగే ప్రతి ఏడాది బోనాల పండుగను పురస్కరించుకొని అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించేవారు. తంగడపల్లి, దుద్దాగు , తలరాం, హుషన్పూర్, కొత్తపల్లి, గ్రామాల ప్రజలు నిత్యం కొలిచేవారని, నిత్యం ఈ రోడ్డుపై వెళ్లే వాహనదారులు పూజలు నిర్వహించే అమ్మవారి గుడికి సంకెళ్లు వేయటం దుర్మార్గమని అన్నారు. అయితే ప్రస్తుతం ఈ భూమిని కొన్న నగరానికి చెందిన డాక్టర్ అనిల్ అనే వ్యక్తి, వడ్డే వెంకటయ్య దేవాలయం కోసం వదిలిన రెండు గుంటల భూమిని కూడా అనిల్ కబ్జ చేశారని సత్యనారాయణ ఆరోపించారు. ఎప్పటి లాగే ఈ సంవత్సరం బోనాల పండుగ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించడానికి సొంత గ్రామమైన తంగడపల్లికి వచ్చిన సత్యనారాయణ కుటుంబం గుడి దగ్గరికి వెళ్లడంతో అమ్మవారి గుడి చుట్టూ ఫ్రీ కాస్ట్ వేసి ఉండటంతో సత్యనారాయణ గుళ్లోకి వెళ్లి అంత పరిశీలించారు. విషయం తెలుసుకున్న డా.అనిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఎవరైనా గుళ్లోకి వెళ్లాలంటే తన అనుమతి తీసుకోవాలని ఖరాఖండిగా తేల్చి చెప్పారని సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. భక్తుల సౌకర్యార్థం గుడిలో తన తండ్రి వడ్డే వెంకటయ్య వేసిన చేతిబోరును తీసివేసిఅందులో బోరు మోటర్ దించి అనిల్ తన పొలానికి వాడుకుంటున్నారని తెలిపారు. అనిల్ కుమార్ చేసిన ఫిర్యాదుతో చేవెళ్ల పోలీసులు గుడి దగ్గరికి వెళ్లొద్దని సమస్య సద్దుమనిగే వరకు మీరు పూజలు నిర్వహించవద్దని, బోనాలు చేయకూడదని గుడి నిర్మాణదారుడైన సత్యనారాయణను పోలీసులు హెచ్చరించారని వాపోయాడు. 35 ఏళ్లుగా అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్నామని, ఇప్పుడు ప్రజలు, భక్తులు పూజలు నిర్వహించడానికి ఎవరితోనో అనుమతులు తీసుకోవడం ఏంటని తంగడపల్లి, సుద్దాగు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్యనారాయణ కుటుంబం గతంలో అమ్మవారి గుడి కోసం వదిలిన రెండు గుంటల భూమిని కూడా కబ్జా చేయడం ఏంటని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గుడి ముందు రోడ్డుపై నిలబడితే కూడా పోలీసులచేత గెంటివేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చెయ్యాలని వేడుకున్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకి కొబ్బరికాయ కొట్టిన కమిషనర్



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 26 :** కాగజ్ నగర్ పట్టణం, వార్డ్ నెంబర్ 5 లోని సర్దార్ బస్తీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లు కేటాయించబడిన లబ్ధిదారులు ఉత్సాహంగా ముగ్గు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్వుల రాజేందర్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఆయన లబ్ధిదారులతో మాట్లాడి, వారికి కొబ్బరి కాయ కొట్టి శుభకార్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను సంబోధించిన కమిషనర్, సకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, త్వరలోనే మీ స్వంత ఇంటిలో ప్రవేశించండి.అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు. సర్దార్ బస్తీ నివాసులు ఈ పథకానికి కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలోనే శివాలయం గుడి పునః నిర్మాణ పనులు ప్రారంభం

## కమిటి సభ్యులతో కలిసి గుడిని పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**నేటి సాక్షి ప్రతినిధి, (బాపట్ల) జూలై26 :** బాపట్ల పట్టణంలో పునఃనిర్మాణం అవుతున్న శివాలయాన్ని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కమిటీ సభ్యులతో కలిసి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ అతి త్వరలోనే ప్రభుత్వం మరియు దాతల సహకారం తో నిర్మాణ పనులు చేపడతామని తెలియచేసారు మళ్ళీ నిర్మాణ పనులు తిరిగి మొదలు పెట్టి త్వరితిగతిన నిర్మాణం పూర్తి అయ్యేలే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాము అని అన్నారు. అదే విధంగా ఆసక్తి గల భక్తులు తోచినంత విరాళం అందచేసి పునః నిర్మాణం పనులలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.

# కలెక్టరేట్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 26 :** కొమురం భీం జిల్లా, బెజ్జూర్ మండల కేంద్రంలోని ఈరోజు ఆదివాసి భవనం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.అనంతరం ఆదివాసీ మండల అధ్యక్షులు కోరెత తిరుపతి గారు మాట్లాడుతూ జీవో నెంబర్ 49 ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ సంఘాల పిలుపు మేరకు ఈనెల 28న కొమరం భీం, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని వారు కోరారు.9 తెగల ఆదివాసీ ప్రజలు, నాయకులు అందరుకుడ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మనేపెల్లి మల్లేష్, మాజీ సర్పంచ్ మడప శ్రీనివాస్, కొడప పుల్లయ్య, పోర్తెటి మధుకర్, దుర్గం ఆనంద్ రావు, మెడి సతీష్, పోర్తెటి నగేష్, పోల్క వెంకటేష్, మడే చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ లో స్కూల్ కేబినెట్ ఎన్నికలు




- విద్యార్థుల్లో బాధ్యత, ప్రజాస్వామ్య భావాన్ని పెంపొందించడానికే స్కూల్ కేబినెట్ ఎన్నికలు-శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అశ్విని

**నేటి సాక్షి - లక్షెట్టిపేట,(రేగుంట ప్రసాద్):** విద్యార్థులలో బాధ్యత, సహకారం, ప్రజాస్వామ్య భావాన్ని పెంపొందించడానికి స్కూల్ కేబినెట్ ఎన్నికలు ఉపయోగపడుతాయని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అశ్విని అన్నారు. శనివారం లక్సెట్టిపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ లో నిర్వహించిన స్కూల్ కేబినెట్ విద్యార్థుల ఎన్నికల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాయకత్వం, బాధ్యత లకు గల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం విద్యా క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన రోజుగా గుర్తించబ డుతుందన్నారు. ప్రజాస్వామ్య విలువలను, విద్యార్థి నాయకత్వాన్ని ప్రోత్సహించే విధంగా స్కూల్ క్యాబినెట్ ఎన్నికలు విజయవంతంగా జరిగాయన్నారు. ఎన్నికైన విద్యార్థి నాయకులు త్వరలో జరగనున్న వేడుకలో బాధ్యతలు స్వీకరిస్తారని అన్నారు. కాగా విద్యార్థులు ఈ కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొని స్కూల్ కెప్టెన్, వైస్-కెప్టెన్, జనరల్ సెక్రటరీ మరియు స్పోర్ట్స్ సెక్రటరీ వంటి వివిధ పదవులకు నాయకులను ఎన్నుకున్నారు. స్కూల్ ఎలక్షన్ కమిటీ మార్గదర్శకత్వంలో ఉపాధ్యాయులు, సీనియర్ సిబ్బంది పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జోనల్ AGM అరవింద రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, అకాడమిక్ డీన్ సుధీర్, ప్రైమరీ ఇంచార్జి శైలజ, పి పి టి ఇంచార్జి అనూష, పి ఈ టి రమేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఇంత ఘనంగా నిర్వహించిన కార్యక్రమంని శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ డి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య ఎంతగానో అభినందించారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

ఆదివారం
27 జూలై 2025




# ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు

**కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో**

- **ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ**



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ )** :గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటు పై నిర్వహించిన స్టాట్యూ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఆచార్య జయశంకర్ చిత్రపటం ఉందని, అవకాశం ఉన్నచోట విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గంభీర్ రావు పేట మండలం నమాజ్ చెరువు వద్ద ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ఏర్పాటు గురించి చర్చించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చెరువు ఎఫ్.టి.ఎల్ లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టడానికి వీలు లేనందున జయశంకర్ విగ్రహం ఏర్పాటు కుదరదని కలెక్టర్ తెలిపారు. స్టాట్యూ కమిటీ సభ్యులు అంగీకారం మేరకు గంభీరావు పేట మండలంలో ఉన్న కేజీ టూ పీజీ పాఠశాల ఆవరణలో ఆచార్య జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు, దీనికి సంబంధించి అవసరమైన తదుపరి చర్యలను రోడ్లు భవనాల శాఖ అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్ బి ఈ నరసింహ చారి, ఈ.ఈ.పి.ఆర్. సుదర్శన్ రెడ్డి, ఈ.ఈ ఇరిగేషన్ కిషోర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక వైపు భారీ వర్షం మరో వైపు అన్నదాన సేవలు

- **బుక్కెడు బువ్వ కోసం ఎదుచూస్తున్న నిరుపేదలు, అన్నార్తులు**





**నేటి సాక్షి ప్రతినిధి : వేములవాడ: (కోక్కుల వంశీ ) :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రాంతాలలో గత 1555 రోజులుగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు పేదలకు, అనార్తులకు అన్నదానం చేస్తున్నారు. శనివారం భారీ వర్షంలో సైతం పేదవారికి అండగా నిలిచేందుకు మై వేములవాడ చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి వారికి అండగా నిలిచారు. ప్రతి రోజూ వారికి భోజనాలు ఇస్తూ వారికి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూస్తున్నారు. దాతల సహకారంతో 1555 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. శనివారం పుట్టినరోజు సందర్భంగా లైశెట్టి సంతోష్ లావణ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివ దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ చోరీ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసులు

- **రూ 16 లక్షల విలువ గల బంగారు, వెండి, నగదు చోరీలో 10లక్షలు విలువగల సొత్తు స్వాధీనం**
- **పరారీలో ప్రధాన నిందితుడు పులి సురేష్ ఇంకా ఆరు లక్షల సొత్తు పెండింగ్**



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా (కర్లపాలెం)జూలై26 :** బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు జరగనంత భారీ దొంగతనం కేసును కర్లపాలెం ఎస్సై రవీంద్ర ఎంతో చాకచక్యంగా ఛేదించారు. శనివారం కర్లపాలెం పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తిరిగి స్వాధీనం చేసుకున్న సొత్తును ఆయన ప్రదర్శించారు. ఈ చోరీలో మొత్తం నలుగురు పాల్గొనగా వారిలో ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు ఇంకా ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. ముగ్గురు నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. డిఎస్పి రామాంజనేయులు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం కు చెందిన ఆర్.ఎం.పి పిట్ల పెద వెంకటరెడ్డికి చెందిన ఇంట్లో భారీ చోరీ జరిగింది. ఆ సమయంలో పెద్ద వెంకటరెడ్డి తన కుటుంబంతో సహా పాండిచ్చేరిలో నివసిస్తున్న తన కుమార్తె వద్దకు వెళ్లారు. ఈ నెల 21వ తేదీన ఇంటి వెనక డోర్ పగలగొట్టి ఉండటాన్ని ఆయన సోదరుడు గమనించి విషయాన్ని పాండిచ్చేరిలో ఉన్న పెద్ద వెంకటరెడ్డికి తెలియజేయగా పెద్ద వెంకటరెడ్డి దమ్మనవారిపాలెం వచ్చి తన ఇంట్లో చోరీ జరిగింది అని ఇంట్లో ఉన్న బంగారము వెండి నగదు చోరీకి గురయ్యాయని గుర్తించి 22వ తేదీన కర్లపాలెం ఎస్సై రవీంద్ర కు ఫిర్యాదు చేశారు. అనంతరం రంగంలోకి దిగిన ఎస్సై రవీంద్ర, రూరల్ సీఐ హరికృష్ణ, డీఎస్పీ రామాంజనేయులు ఎస్పీ తుషార్ డుండి సూచనలు సలహాలతో క్లూస్ టీం ని రప్పించి ఆధారాలు చాలా జాగ్రత్తగా సేకరించారు. ఈ దొంగతనం పక్క ప్రొఫెషనల్స్ చేసిన దొంగతనంగా ఆయన గుర్తించారు. వారు గుర్తించిన ఆధారాలను బట్టి ఈ పని కచ్చితంగా పాత నేరస్తులు చేసి ఉంటారని ఎస్సై రవీంద్ర నిర్ధారణకు వచ్చారు. స్వతహాగా చోరీ కేసులను చాకచక్యంగా ఛేదించే ఎస్ఐ రవీంద్ర మొట్టమొదటిగా సేకరించిన సాంకేతిక ఆధారాలను బట్టి ఇది కచ్చితంగా పాత నేరస్తుల పనేని ఆయన గ్రహించారు. వెంటనే ఆయన వివిధ కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేసి ఈ చోరీలో మొత్తం నలుగురు పాల్గొన్నట్లు ఆయన నిర్ధారించారు. వీరంతా గతంలో రాజమండ్రి సెంట్రల్ జైల్లో పాత నేరస్తులుగా శిక్ష అనుభవించి ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారని ఆయన వివరించారు. పోలీస్ పరిజ్ఞానంతో ఉన్నతాధికారుల సూచనలతో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ముగ్గురిని బాపట్ల మార్కెట్ యార్డ్ వద్ద శనివారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. డిఎస్పి రామాంజనేయులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ చోరీలో ముద్దాయిలు అయ్యిన తెనాలి నందివెలుగు కు చెందిన పులి సురేష్, రాజమండ్రి కి చెందిన జన దివ్యశేఖర్, బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం కు చెందిన మరుప్రోలు నాగేందర్ రెడ్డి, రాజమండ్రి కి చెందిన లంక హర్షవర్ధన్ గా గుర్తించారు. వీరిలో తెనాలి నందివెలుగుకి చెందిన పులి సురేష్ ఇంకా పరారీలో ఉన్నాడు. మిగిలిన ముగ్గురు నిందితుల దగ్గర నుంచి 10 లక్షల విలువ గలిగిన బంగారు, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంకా మరో ఆరు లక్షల విలువ గలిగిన సొత్తు స్వాధీనం చేసుకోవాల్సి ఉంది. ఈ కేసును నాలుగు రోజుల్లోనే అత్యంత చాకచక్యంగా వేగంగా ఛేదించిన కర్లపాలెం ఎస్సై రవీంద్రను సీఐ హరికృష్ణ డిఎస్పి రామాంజనేయులు ఎస్పీ తుషార్ డూండీ ప్రత్యేకంగా అభినందించారూ. అనంతరం ముగ్గురు ముద్దాయిలను కోర్టులో హాజరుపరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు ఆయన వివరించారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ ఏర్పడిన ఇన్ని సంవత్సరాల్లో ఇంత భారీ స్థాయిలో చోరీ జరగటం ఇదే ప్రథమం. కర్లపాలెం ఎస్సైగా రవీంద్ర బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇప్పటివరకు రెండు భారీ చోరీ కేసులను ఆయన చేయించారు. గతంలో చింతాయపాలెం కి చెందిన పశువుల దొంగతనం ఇప్పుడు కర్లపాలెం మండల చరిత్రలోనే అత్యంత భారీ చోరీ కేసును ఆయన నాలుగు రోజుల్లోనే చేదించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన ప్రముఖులు మండల ప్రజలు ఎస్సై రవీంద్రను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

- **కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో శుక్రవారం సాయంత్రం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్. నిండు నూరెళ్లు వర్ధిలాలని అకాంక్షించారు.



## ఆదివాసీలారా ఏకం కండి

**కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ మహా ధర్నా పాల్గొందాం**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 26 :** జి.ఓ. నంబర్ 49 రద్దుకై మన ఐక్యతను చాటుదాం కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని మన ఆదివాసీ సోదర, సోదరీమణులారా! ప్రభుత్వం తీసుకొచ్చిన జి.ఓ. నంబర్ 49 మన హక్కులను కాలరాసే విధంగా ఉంది. ఈ జీవో వల్ల మన భూములకు, అటవీ హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. మన సంస్కృతి, సంప్రదాయాలు, జీవనోపాధిపై ఇది పెను ప్రభావం చూపుతుంది. ఈ నల్ల చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని, మన హక్కులను కాపాడుకోవాలని ఆదివాసి సంఘాల వేదిక పిలుపునిస్తోంది. మనందరం కలిసికట్టుగా పోరాడితేనే విజయం సాధ్యం. జూలై 28న కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహ దర్నా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని, మన ఐక్యతను, సంకల్పాన్ని ప్రభుత్వానికి చాటి చెబుదాం. మన భవిష్యత్తు కోసం, మన హక్కుల పరిరక్షణ కోసం ఈ పోరాటంలో భాగస్వాములం. అదివాసి హక్కుల పోరట సమితి తుడుందేబ్బ. మరియు ఆదివాసీ సంఘులు ప్రజా సంఘల అద్వర్యం లో మహా ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొవాలని విజ్ఞప్తి చేసినారు ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మరియు ఆదివాసి సంఘాలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన విన్నకోట సురేష్

**బాధితులకు 16 వేల రూపాయలు నగదు నిత్యవసర సరుకులు అందజేత**



**నేటి సాక్షి ప్రతినిధి, బాపట్ల జిల్లా,(కర్లపాలెం) జూలై26 :** బాపట్ల నియోజకవర్గం గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురైై పూరి గుడిసెను కోల్పోయిన నిరుపేద గిరిజన దంపతులు నక్కా కోటయ్య, ఉర్లమ్మలకు, జనసేన పార్టీ అండగా నిలిచింది. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, పార్టీ తరపున ఆర్థిక, వస్తు రూపంలో సహాయం అందజేశారు. ప్రమాదవశాత్తు దగ్ధమైన గృహాన్ని పరిశీలించిన విన్నకోట సురేష్, బాధితులకు రూ. 16,000 నగదుతో పాటు, మినీ గ్యాస్ సిలిండర్‌తో కూడిన స్టవ్, వంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా కోటయ్య, ఉర్లమ్మ, దంపతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన నాయకులు తిరుమలశెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరుల విజయ దివాస్ పురస్కరించుకుని ఘన నివాళులు



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 26, ( ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చౌరస్తాలో శనివారం కార్గిల్ దివాస్ యుద్ధంలో విజయాన్ని పురస్కరించుకుని మరికల్ మాజీ సైనికులు, ప్రస్తుత సైనికులు, మరికల్ యువకులు పెద్ద ఎత్తున ఇంద్ర గాంధీ చౌరస్తాలో కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించుకోవాలన్న పాకిస్తాన్ దురుద్దేశాన్ని తమదైన ధైర్య సాహసాల తో ఓడించి కొంతమంది వీర జవాన్లు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహేష్, తిరుపతయ్య తిరుపతయ్య, శ్రీనివాసులు, రియాజ్, కురుమయ్య, కుసురు రవి , రాజేష్ , శివకుమార్, వైడి గుప్తా, పోలమని రమేష్, కర్లీ కృష్ణయ్య, మతిన్, నజీర్, వారం వడ్డీ నరసింహులు, అబ్దుల్ అలీమ్, చెన్నయ్య, నిఖిల్, మధుశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

ఆదివారం
27 జూలై 2025




# వర్గీకరణతో పాటు సామాజిక సమస్యలపై ఎమ్మార్పీఎస్ పోరాటం

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసమే కాకుండా న్యాయం అనిపించిన ప్రతి సామాజిక సమస్యల పై పోరాటం చేస్తూ వస్తుందనీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలిపారు. కేంద్రప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగను ఆత్మీయంగా సన్మానం చేసుకోవడానికి సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని పట్టణానికి ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం గోదావరిఖని పట్టణానికి వచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం పలికారు. గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి మందకృష్ణ మాదిగ పూలమాల వేసి నివాళులు అర్పించి ర్యాలీగా రాజేష్ థియేటర్ సమీపంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్దకు చేరుకొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి దుర్గానగర్ లోని అర్ కె గార్డెన్ కు చేరుకున్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ సన్మాన సభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఇంతకుముందు జరిగిన ప్రయాణం కంటే ఇకముందు జరగాల్సిన ప్రయాణం సవాళ్లతో కూడుకున్నదనీ అన్నారు. అయినా అంబేద్కర్, పూలే లను ఆదర్శంగా తీసుకొని ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాన్ని సాగిస్తానని తెలిపారు. ఎం అర్ పిఎస్ ఒక వర్గీకరణ పైనే కాకుండా న్యాయం అనిపించిన ప్రతి సమస్యపై పోరాటం చేస్తూ విజయం సాధిస్తూ వచ్చిందని వెల్లడించారు. అలా చిన్నారి గుండె



ఆపరేషన్ కోసం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిపై మొదలైన పోరాటం రాష్ట్రంలోని అందరు చిన్నారులకు ఉచితంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్ చేయించేలా రాజశేఖర్ రెడ్డి నిర్ణయం తీసుకునేలా చేసిందని అలా పుట్టుకొచ్చిందే రాజీవ్ ఆరోగ్యశ్రీ అని చెప్పుకొచ్చారు. వికలాంగులకు 2 రూపాయలు ఉన్న పెన్షన్ పెంచాలని ఉద్యమం చేపట్టి మొదటగా 500 రూపాయలు, ఇప్పుడు 4 వేల రూపాయలు చేయించడం జరిగిందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు అమలు చేయాలని ఆగస్టు 13న లక్షమంది వికలాంగులతో హైదరాబాద్ లో సభ నిర్వహించనున్నామని తెలిపారు. తాను ఏనాడు కండువా మార్చలేదని, ఏ పార్టీ కండువా కప్పుకోలేదని, తాను చనిపోయే వరకు తన ఒంటిపై ఈ నల్ల కండువానే ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం వివిధ వర్గాలకు చెందిన నాయకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఆత్మీయంగా శాలువాలతో సన్మానించారు. సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి చొప్పదండి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, నాయకులు చిలుక శ్రీనివాస్, యాదగిరి సత్తయ్య , వడ్డేపల్లి శంకర్, యుగేందర్, మంథని సంపత్, కాసిపేట శివాజీ, జనగామ స్వప్న, పెంచాల తిరుపతి, ట్రైసన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ ఇంజన్ సర్కారు రావడం ఖాయం

- **ముఖ్యమంత్రి సొంత జిల్లాకు ఎంత ఖర్చు చేశారో ప్రజలకు చెప్పాలి**
- **బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు**

**నేటి సాక్షి, నారాయణపేట, జులై 26, ( ఇమామ్ సాబ్ ) :** తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయినా పాలమూరుకు ఎన్ని నిధులు ఖర్చు చేశారో వివరించాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. నారాయణపేట జిల్లాలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యకర్తల ముఖ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్తున్నారు తప్ప పాలమూరు జిల్లాకు ఖర్చు చేసిన నిధుల పూర్తి వివరాలు ప్రజలకు వివరించాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజలకు మోసం చేశారే తప్ప అభివృద్ధి గాలికి వదిలేసారని ఆయన ఆరోపించారు. మహబూబ్నగర్ జిల్లా డీకే అరుణమ్మ మాట్లాడుతూ పేట జిల్లా టౌన్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించే ఏర్పాట్లను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలన్నారు. నిరుపేదలను ఆదుకోవాలంటే బిజెపి అధికారంలోకి రావాలని ఆమె కోరారు. భూ బాధితులకు ప్రభుత్వం



నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనంతరం రామచంద్రరావుకు ఈ నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి,కే.నర్సం గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి, రఘువీర్ యాదవ్, ధన్వాడ గోవర్ధన్ గౌడ్, ఉమేష్ కుమార్,పి. రామచంద్ర రావు ఉదయభాను, పవన్ కుమార్ రెడ్డి, కొండయ్య, సాయిబన్న, డోకూరు తిరుపతిరెడ్డి, రాజేష్ కుమార్, భాస్కర్ రెడ్డి, మరికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాలకు రూ.5.50 కోట్ల వడ్డీ లేని రుణాలు

- **రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాశ్ గౌడ్**

**నేటి సాక్షి రాజేంద్రనగర్ ప్రతినిధి, జులై 26 :** మహిళ సంఘాలకు రూ. 5.50 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాశ్ గౌడ్ పంపిణీ చేశారు. 100 రోజుల ప్రణాళిక ఒక్క మార్పు అభివృద్ధికి మలుపులు కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని వీరభద్ర ఫంక్షన్ హల్ యందు మహిళ సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. మహిళ సంఘాల సభ్యుల స్వయం ఉత్పత్తుల ప్రదర్శన మరియు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి. ప్రకాశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాలకు రూ. 5.50 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. వీదివిక్రేయదారుల యొక్క చిరు వ్యాపారులు అభివృద్ధి పరుచుకొనే దిశగా ముందడుగు వేయాలని, ఆర్థిక పరిపుష్టి మరియు వారి కుంటుంబ



పోషణ మెరుగుపర్చుకోవలని, వారికి కావాల్సిన ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వార మరియు బ్యాంకుల ద్వారా అందించే విదంగా వీది విక్రేయ దారులను ప్రోత్సహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. మహిళ సంఘాల సభ్యుల స్వయ ఉత్పత్తులు మరియు వివిధ తినుబండారాలు ప్రదర్శనను పరిశీలించి, ఆరోగ్యమైన ఆర్గానిక్ ఫుడ్ తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి. శ్రీధర్, కమీషనర్ బి. శరత్ చంద్ర గారు, మార్కెట్ కమిటీ చెర్మెన్ రాందాస్, ఏఎంసీ డి. చంద్రశేఖర్ రెడ్డి గారు, రంగారెడ్డి జిల్లా మెప్మా పిడి వెంకట నారాయణ , మేనేజర్ టి. పర్వతాలు గారు, టీఎంసీ ఎస్. శ్రీలత , మునిసిపల్ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు మీదే పశువులు.. ప్రమాదాలకు సాంకేతాలు

**కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు ఆవులు రోడ్డు మీదే సంచరిస్తుండటంతో వాహనదారలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు... ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు లేకపోలేదు. మున్సిపల్ అధికారులు పశువులు ను రోడ్డు మీద ఉండకుండా చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరతున్నారు.**

**- నేటి సాక్షి, కాగజ్‌నగర్**



# కౌశిక్‌రెడ్డి ఇంటికి ఖైరతాబాద్ నాయకులు

**నేటి సాక్షి, ఖైరతాబాద్:** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడనున్నారన్న సమాచారం మేరకు వెయ్యి మందికి పైగా బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు శనివారం హైదరాబాద్‌లోని కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గం నాయకులు, జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మాట్లాడారు. ఇటీవల బీఆర్ఎస్ భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తీవ్ర ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకారంగా వ్యవహరిస్తోందన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని, ప్రజల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన మాట్లాడారన్నారు. కానీ, ఆ వ్యాఖ్యలను ఖండించాల్సిన బదులు, కాంగ్రెస్ ప్రభుత్వం బెదిరింపులకు, అక్రమ కేసులకు, అరెస్టులకు, దాడులకు పాల్పడుతోందని, ఇది తగదన్నారు. కౌశిక్ రెడ్డిపై దాడికి ప్రయత్నిస్తే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో ఆందోళనలు జరుగుతాయని హెచ్చరించారు. ప్రజలు ఈ అక్రమ ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారనే నమ్మకం తమకున్నదన్నారు.

# ట్రాక్టర్ వీల్స్ కిందపడి ఒకరు మృతి



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జులై 26 :** దహెగాం మండలంలో ట్రాక్టర్ వీల్స్ కిందపడి ఒకరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ విక్రమ్ వివరాలు.. ఒడ్డుగూడకు చెందిన ఎల్కరి మల్లేశ్ ట్రాక్టర్ నడుపుతూ పొలంలో దూకి దున్ని తిరిగి ఇంటికి వస్తుండగా, ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ వీల్స్ కిందపడి మల్లేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య రాజక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు. ఎస్ ఐ విక్రమ్.తెలిపారు.

# తిరుపతి క్షత్రియ సోదరులచే సత్కారం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి, జూలై 26: భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం కార్యదర్శిగా నియామకమైన జగదాబి మ-ñనీశ్వరిని శనివారం సాయంత్రం మేక్ మై బేబీ జీనియస్ స్కూల్ ప్రాంగణంలో స్థానిక క్షత్రియ సోదరులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మ-ñనీశ్వరి మాట్లాడుతూ ఆధ్యాత్మికతను పెంపొందించే దిశగా శ్రీరామ రాజ్య స్థాపనకై హిందూ భావజాలాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ, యూపీ ముఖ్యమంత్రి వర్యులు యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండ్రాజు సుకుమార్ రాజు ఆమెకు సూచించారు. ఆమె భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని క్షత్రియ సోదరులు అభినందించారు ఈ కార్యక్రమంలో రుక్మాంగదరాజు, గిరిధర్ వర్మ, చంగముని రాజు, శేఖర్ రాజు, జివిఆర్, వెంకట మునిరాజు, మాధవ రాజు, నవీన్ వర్మ, బాలకృష్ణమరాజు, చరణ్ రుద్రరాజు, సుందర కుమార్ రాజు, లోకనాథరాజు పాల్గొన్నారు.

# మైసమ్మ, పోచమ్మ బోనాల మహోత్సవాలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలానికి చెందిన కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ పెద్దలు నిర్ణయించిన తేదీల ప్రకారం ఆలయాలకు చెందిన మైసమ్మ ఈదమ్మ బోనాలు నేడే ఆదివారం,అలాగే పోచమ్మ బోనాలు రేపు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుగనున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవార్లకు బోనాలు సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుకటి రఘుపతి (బీఆర్ఎస్) తెలియజేశారు. గ్రామంలో భక్తి శ్రద్ధలతో పండుగ వాతావరణం నెలకొంది.